ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ · గోరాశాస్త్రి

113545



సంపుటి: 16 సంచిక 32 * సికిందరాబాద్ 2-11-1975 ఆదివారం * 8 పేజీలు 25 పైసలు

చైనీస్ దాడితో భారత గస్తీ సైనికులు నలుగురి మృతి

పెకింగ్‌కు ఢిల్లీ తీవ్ర ఆక్షేపణ

న్యూఢిల్లీ, నవంబరు 1 (యు.ఎన్.ఐ.)

ఉత్తర సరిహద్దులో ఈ నెల 20న చైనా సైనికులు భారత భూభాగంలోనికి చొచ్చుకొనివచ్చి మన గస్తీ సైనికులను నలుగురిని హతమార్చారు.

అధికార ప్రతినిధి నేడీ ప్రకటనచేస్తూ చైనీయులు అన్యాయంగా అకారణంగా జరిపిన ఈ మారుకచర్యకు మన ప్రభుత్వం పెకింగ్ పాలకులకు తీవ్రవిరసన తెలియజేసింది.

భారత భూభాగంలో, భారత సైనికులు పెక్కు సంవత్సరాలుగా గస్తీ తిరుగుతున్న ప్రాంతంలో ఈ దాడి జరిగినదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

ఈ ప్రాంతంలో ఇట్టిసంఘటన జరుగడం ఇదే మొదటిసారి ఇదివరకెప్పుడూ జరుగలేదు-అని కూడా ఆయన అన్నారు.

ఈ సంఘటన ఎక్కడ జరిగిందని ప్రశ్నించగా ఈ దళలో అది చెప్పడం సముచితం కాదు ఆయన అన్నారు. నిక్కిమ్‌లోనా అని ప్రశ్నించగా ఆయన కాదని స్పష్టం చేశారు.

ఒక నాన్‌కమిషన్డు ఆఫీసరుతోసహా మొత్తం ఆరుగురు సైనికులున్న భారత గస్తీ దళంలోని నలుగురి జాడ తెలియడంలేదని ప్రభుత్వ ప్రతినిధి మొదట చెప్పారు. ఆ తర్వాత ఆ నలుగురు మరణించినట్లు దౌత్యవర్గాలద్వారా తెలిసింది. నలుగురు భారతీయ సైనికుల మృతదేహాలను మన దేశానికి తిరిగి అప్పగించారు.

భారత గస్తీదళంపై 40 మంది చైనా సైనికులదళం దాడిచేసిందనీ ఇద్దరు భారతీయ సైనికులు తిరిగి వచ్చారని తొలి వార్తలు తెలుపుతున్నాయి.

సంఘటన గురించి ప్రకటించడంలో ఆలస్యం కావడానికిగల కారణాలను వివరిస్తూ వాస్తవాలేమిటో తెలుసుకోవలసి ఉండేనని, భారత సైనికుల మృతదేహాలు మనకు అప్పగించవలసి ఉండెననీ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

సంఘటనకు సంబంధించి టెలిప్రింటర్, రేడియో, పత్రికలు అభూతకల్పనలతో కూడిన ప్రకటనలు చేయడాన్ని ఆయన గర్హించారు.

మన గస్తీదళాలకు సరిహద్దు లోపల ఉండి గస్తీ జరుపాలని ఆదేశాలున్నాయని మనగస్తీ సైనిక దళంవారు ఆ ఆదేశాలను కచ్చితంగా పాటించారని ఆయన అన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే అరెస్టు

ముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 1

ప్రభుత్వ భూములను ఆక్రమించి, విక్రయించే వారిని అంతరంగిత భద్రతా చట్టంక్రింద అరెస్టు చేయడానికి ప్రభుత్వం సంకోచించబోదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు హెచ్చరించారు.

హైదరాబాద్ నగర అభివృద్ధిసంస్థకు ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ఆయన అలా హెచ్చరించారు.

లెవీ చెలించని రైతులపై కేసుల ఉపసంహరణ

హైదరాబాద్, నవంబర్ 1

లెవీధాన్యం చెల్లించని రైతులపై గల ప్రాసిక్యూషన్ ఉత్తర్వులన్నింటినీ ఉపసంహరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం గైకొన్నది.

పౌర సరఫరాలశాఖ డైరెక్టర్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ మేరకు కలెక్టర్లకు ఆదేశాలు జారీచేసినట్లు ప్రకటనలో చెప్పారు.

పంచాయితీ సంస్థలద్వారా ఆర్థిక కార్యక్రమం అమలు

రజతోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1

ప్రధాని ప్రకటించిన 20సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచడంలో సంపూర్ణంగా సహకరించాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పంచాయతీరాజ్ సంస్థలను కోరారు.

"గ్రామపంచాయతీల రజతోత్సవాలకు నేడు రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడుగా తన అనుభవాలను స్మరిస్తూ ప్రధాని ఆర్థిక కార్యక్రమం పంచాయతీసంస్థలద్వారానే సమర్థవంతంగా అమలు కాగల్గుతుందని ఆయన తన విశ్వాసాన్ని ప్రకటించారు.

పంచాయతీరాజ్ సంస్థలు పదేళ్ళక్రితం ఉన్నట్లు లేవని పంచాయతీరాజ్ సంస్థలలోనికి రాజకీయాలు చొరడం అందుకు కారణమని తగినవిధులు లేకపోవడంవల్ల కూడా అభివృద్ధి కార్యక్రమాలుదెబ్బతింటున్నాయని ఆయన అన్నారు.

పంచాయతీలు ప్రజాస్వామ్యానికిపునాదివంటివని చెబుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణాభివృద్ధికి సాధనం కాగలవని గ్రామాల్లో కన్పిస్తున్న అభివృద్ధికి గ్రామ పంచాయతీ కారణమని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ మంచిదేకాని ఆ సంస్థలను చిర్వహిస్తున్న వారిపేదరాలు విషయం ఆధారపడి ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

పంచాయతీరాజ్ నిబ్బంది నియామక పద్ధతిలో మార్పురావాలని ఆయనఅన్నారు.

నగరంలో పంచాయతీభవనం నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోగలదనికూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

పంచాయతీరాజ్ మంత్రి శ్రీలక్ష్మణ్‌దాస్ మాట్లాడుతూ 18 వేల గ్రామాలలో రజతోత్సవాలు జరుగుతున్నాయన్నారు.

వెంగళరావుకమిటీ సిఫార్సులు అమలు జరిగితే పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో తక్కువదేదని ఆయన అన్నారు.

పంచాయతీరాజ్ రాష్ట్రపరిషత్తు అధ్యక్షుడు శ్రీ యతిరాజారావుకూడా ప్రసంగించారు.

ఉత్తమ పంచాయతీలకు ముఖ్యమంత్రి అవార్డులు బహూకరించారు.

ఊరూరా రాష్ట్రావతరణ ఉత్సవాలు

హైదరాబాద్, నవంబర్

దేశంలో తొలిదాపా ప్రయుక్త రాష్ట్రమైనఆంధ్రప్రదేశ్ నేడు ఇరవైయవ ఏట ప్రవేశించిన సందర్భంగా రాష్ట్రమంతటా ప్రజలు రాష్ట్రావతరణ దినాన్ని వైభవోపేతంగా జరుపుకున్నారు. ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు రాష్ట్రావతరణ దినం ఇంకొకవైపు పంచాయతీరాజ్ రజతోత్సవం రెండూ ఒకేసారి వచ్చిన ఈరోజు రాష్ట్ర ప్రజలకు ఉభయత్రా శుభసూచకమైనది.

పండుమ్మని రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగాజాగే ఈ సంయుక్త ఉత్సవాలు నవంబరు 17 న ప్రధాని ఇందిర జన్మదినఉత్సవంతో ముగుస్తాయి.

రాష్ట్రంలో 19వేల పంచాయతీలు 32కి సమీపంలో, 27 జిల్లాపరిషత్‌లు ఈ ఉత్సవాలను నేడు ఘనంగా ప్రారంభించాయి. పలాది గ్రామాలు, పందులాది పట్టణాల్లో ఉత్సవ తోరణాలు మేర్పడింది.

పంచాయతీరాజ్ రజతోత్సవాలకు నగరంలో ముఖ్యమంత్రి శ్రీవెంగళరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవాల సందర్భంగా రాష్ట్రప్రభుత్వం పేదల ఇళ్ళస్థలాల పట్టాలమంజూరుచేయడం పట్టాలను పేదలకు పంచిపెడుతోంది రజత నీటిసరఫరా పథకాలు మన్నగు సంఘ సంక్షేమ కార్యక్రమాలపాలనెన్నిటినో ప్రారంభిస్తున్నది.

ఈ ఉత్సవాలకు లోడుగా వీరక్షేత్రను పార్టీలో దీపావళిసందర్భంగా కూడా ఇదే సందర్భంలో రావడం రాష్ట్ర ప్రజలకు ఆనందం ఇనుమడింపచడానికి కారణమైనది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1956లో దీపావళిపండుగరోజే ఆవతరించింది.

ఇండియాపట్ల పాకిస్తాన్ వైఖరిలో వాస్తవిక దృష్టి

రేడియో ప్రసంగంలో భుట్టో వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 1 (యు. ఎన్. ఐ. పి. టి. ఐ.)

భారతదేశం విషయంలో పాకిస్తాన్ వాస్తవ పరిణామాలనుబట్టి వ్యవహరిస్తున్నదనీ భారతదేశం విషయంలో తమవిదేశాంగ విధానం వాస్తవదృష్టి కలదనిపాకిస్తాన్ ప్రధాని జుల్ఫీ. భుట్టో గతరాత్రి తమ రేడియో ప్రసంగంలో అన్నారు.

అన్ని అగ్రరాజ్యాలతో తమకు మంచి సంబంధాలు కలవనీ, ఇరుగుపొరుగు దేశాలతో సహా ప్రపంచంలో అన్ని దేశాలతో స్నేహం పెంచుకోవడమే పాకిస్తాన్ విదేశాంగ విధానం ప్రాతిపదికఅనీ ఈ విధానం సరియైనదని భద్రతాసమితి ఎన్నికలో పాకిస్తాన్ గెలుపు రుజువు చేసిందనీ భుట్టో అన్నారు.

పాకిస్తాన్ ఆంతరంగిక విషయాల్లో అవనిస్తాన్ జోక్యం చేసుకుంటున్నదని ఆయన విమర్శించారు.

నేషనల్ అవామీపార్టీని నిషేధించడంలో తమ ప్రభుత్వం తర్కకు అనుకూలంగా సుప్రీమ్‌కోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఆయన హర్షం వ్యక్తంచేస్తూ ఈ పార్టీ విచ్ఛిన్నకర కార్యకలాపాలను సాగిస్తున్నదనీ ఈ పార్టీ నాయకులను విడుదలచేసే వళ్ళేలేదనీ అన్నారు.

24గంటలలో అక్రమ కబ్జాల తొలగింపు

ఆర్డినెన్స్ జారీకై గవర్నర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 1

ఎట్టిపరిహారం చెల్లించకుండా 24 గంటలలోగా అక్రమకబ్జాలు, మురికివీటల తొలగింపునకై మున్సిపల్‌కార్పొరేషన్‌కు అధికారమిస్తూ ఒక శాసనాన్ని తేవలసిన అవశ్యకత కలదని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. చెంచులెడ్డి నేడిక్కడ నొక్కి చెప్పారు.

అవసరమైతే ఒక ఆర్డినెన్స్‌ను జారీ చేయాలని దానిపై తాను 'వెంటనే' సంతకముచేయగలనని గవర్నర్ ప్రకటించారు

పాతనగరంలోని 'పురానా హవేలీ'లో హైదరాబాద్ "విన్న, నేడు, రేపు" అనే ఛాయాచిత్ర ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై అభిప్రాయాలు వ్యక్తం చేసారు.

మూడునెలలలో ఆస్తిపన్ను చెల్లించని వారికి దానికి రెట్టింపు జరిమానా విధించాలని ఆయన సూచించారు.

మున్సిపల్ పాలనామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు, నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీమతి సరోజినీదేవి పుల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ వి. కె. బావా, నగర కార్పొరేషన్ ప్రత్యేకాధికారి శ్రీ నరేంద్రబాబర్, డాక్టర్ ఎం. ఆర్. సత్యేనా తదితరులు ప్రసంగించారు.

టౌన్ ప్లానింగ్‌శాఖ డైరెక్టర్ శ్రీ వెంకటరమణారెడ్డి వందన సమర్పణ చేసారు.

నగరాభివృద్ధిసంస్థ, నగరకార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటయిన ఈ ప్రదర్శనను ఈనెల 19 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 నుండి రాత్రి 8 గంటల వరకుతిలకించవచ్చు.

జనాభాలో ఏటా కోటి పెరుగుదల

న్యూఢిల్లీ, నవంబరు 1 (హి. స)

ప్రతి సంవత్సరం భారతదేశంలో జన్మించే శిశువుల సంఖ్య ఒకకోటి30 లక్షలు అంటే ఆస్ట్రేయాఖండం జనాభాతో సరిసమానమైన సంఖ్యలో మన దేశంలో ప్రతి ఏడాది శిశువులు జన్మిస్తున్నారన్నమాట.

కేంద్ర ప్రజారోగ్య కుటుంబ నియంత్రణశాఖలమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ తమ మంత్రిత్వశాఖ పార్లమెంటరీ సలహా సంఘ సమావేశంలో ఈవిషయం చెప్పారు.

ఇదే విధంగా మనదేశంలో జనాభా పెరుగుతూపోతే 2000 సంవత్సరంనాటికి దేశజనాభాపంద కోట్లకు చేరుకొనగలదని ఆయన హెచ్చరించారు.

నెల్లూరువద్ద వాయుగుండం

హైదరాబాద్, నవంబరు 1 (యు.ఎన్.ఐ)

బంగాళాఖాతంలో వాయుగుండం నేటి ఉదయానికి నెల్లూరుకు 400కిమీ మేరల్లో దూరంలో కేంద్రీకృతమై ఉన్నది.

చౌకఇళ్లనిర్మాణానికి నగరంలో అన్ని ఖాళీస్థలాల సేకరణ

అభివృద్ధి సంస్థను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి వెంగళరావు వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 1

జంటనగరాలలో ఖాళీగా ఉన్న స్థలాలనన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలు బలహీన వర్గాల వారి కోసం గృహాలునిర్మించడానికై హౌసింగ్ బోర్డునకు నగరాభివృద్ధి సంస్థకు అప్పగిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు చెప్పారు.

చరిత్రాత్మకమైన చార్మినార్ భవనం ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటయిన సభలో హైదరాబాద్ నగరాభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి పైవిషయం చెప్పారు.

నగరాన్ని సుందరంగా తీర్చి దిద్ది పౌర సౌకర్యాలను సమకూర్చడానికై దీర్ఘకాలిక ప్రాతిపదికపై ప్రణాళికాబద్ధంగా సాగించవలసిన కృషిని గురించి ముఖ్యమంత్రి ఈ సభలో వివరిస్తూ నగరాభివృద్ధి కోసం షట్‌సూత్ర పథకం క్రింద కేంద్రం వచ్చే ఐదేళ్ళలో ఇవ్వనున్న పది కోట్ల రూపాయల మొత్తంలో ఏటా కోటిరూపాయలు మునిసిపల్ కార్పొరేషన్‌కు మరో కోటి రూపాయలు నగరాభివృద్ధి సంస్థకు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

నగరాన్ని శీఘ్రంగా అభివృద్ధి చేయాలనే తలంపుతో నగరాభివృద్ధి సంస్థను నెలకొల్పినట్లు ఆయన చెప్పారు. బొంబాయివంటి నగరంతో పోల్చితే హైదరాబాద్‌కు పెక్కు సౌలభ్యాలు కలవనీ, ఇక్కడ పెక్కుచోట్ల విశాలమైన ఖాళీస్థలాలు కలవనీ, ధరకూడా తక్కువనీ, ముఖ్యమంత్రి అన్నారు.

నగరంలో ఇళ్ళకొరత చాలా తీవ్రంగా ఉన్నదనీ, మురికివీటలలో నివసించేవారికోసం ఈ పేటకు దూరంగా ఎక్కడో ఊరివెలుపల కాలనీలో నిర్మిస్తే ప్రయోజనంలేదనీ తమిళనాడులో నిర్మించిన పద్ధతిలో ఈ పేటలు ఉన్నచోటనే కాలనీలు నిర్మించి పెట్టడం మంచిదని ఆయన అన్నారు. "మురికివీటల నివాసుల కోసం చౌకగా ఇళ్లు కట్టించి ఇవ్వాలని హౌసింగ్ బోర్డును ఇదివరకే కోరాను."

నగరంలో ముఖ్యంగా పాత నగరంలో వర్షం ఎక్కువ పడినప్పుడు ఇల్లు కూలిపోతున్నాయని ఇటీవల వర్షాలలో ఈ విధంగా ఇళ్ళు కూలి 30 మంది మరణించారనీ ముఖ్యమంత్రి చెప్పారు. నగరంలో ప్రజలకు నీటి సరఫరా సౌకర్యం సమకూర్చడం నగరం చుట్టూ ప్రహరీ రోడ్డు నిర్మాణంతోబాటు శిథిలమవుతున్న ఇళ్ళను కూలగొట్టి కొత్తవి నిర్మించే వనిని కూడా నగరాభివృద్ధి సంస్థ చేపట్టాలని ఆయన సూచించారు.

నగరంలో ప్రజలకు మంచినీటి సరఫరా సౌకర్యాలను గురించి ఆయన చెబుతూ, మంజీరానీరు తెచ్చినప్పటికి కొరతతీరలేదనీ, సింగూరువద్ద రిజర్వాయర్ నిర్మించి గోదావరి జలాలను తీసుకొనవస్తే మరోపాతికేళ్ళవరకు ఈ చింత ఉండదనీ, గోదావరి జలాలవాటాపై మహారాష్ట్రలో ఒప్పందం కుదిరింది కాబట్టి సింగూర్ ఆనకట్ట నిర్మాణానికి ఆటంకం తొలగిపోయిందనీ, శ్రీశైలంనుండి కృష్ణా జలాలు తెచ్చుకునే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ అన్నారు.

కింగ్‌కోఠీభవనాన్ని సేకరించి పెట్టాలని నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి చేసిన విజ్ఞప్తిని పరిశీలించడానికి ముఖ్యమంత్రి సమ్మతించారు.

మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ చాల్లా సుబ్బారాయుడు నగరమునిసిపల్ కార్పొరేషన్ అధికంగా చిక్కుల నెదుర్కొంటున్నదని చెప్పారు.

నగరాభివృద్ధి సంస్థకు తొలుత ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలాలను అప్పగించాలని ఆయన సూచించారు.

నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ వి. కె. బావా తమ సంస్థ నగరాన్ని అభివృద్ధిపర్చడమేగాక నగరం కిచారు ప్రాంతాలను పల్లెలను కూడా అభివృద్ధి చేస్తుందని చెప్పారు.

శ్రీయుతులు రహ్మత్‌అలీ, ఎన్. లక్ష్మీనారాయణ, నాగం కృష్ణారావులు కూడా ప్రసంగించారు.

మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ నరేంద్ర లూథర్ వందన సమర్పణ చేశారు.

హితేంద్రదేశాయికి గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి

న్యూఢిల్లీ, నవంబర్ 1 (యు.ఎన్.ఐ.)

గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి చేపట్టవలసిందిగా శ్రీ హితేంద్ర దేశాయిని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం కోరినట్లు తెలుస్తున్నది.

మాజీ ప్రతిపక్షకాంగ్రెస్ నాయకుడైన శ్రీ దేశాయి ఇటీవల కాంగ్రెస్‌లోచేరారు.

మాజీ డిప్యూటీమేయర్ వై. వెంకయ్య మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, నవంబరు 1

నగర మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీమేయర్ శ్రీ వై. వెంకయ్య నేటి తెల్లవారుజామున ఇక్కడి గాంధీ ఆస్పత్రిలో హృద్రోగంవల్ల మృతి చెందారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ ఎస్. వెంకటరామారెడ్డి, మాజీ మంత్రి శ్రీ ఎం.ఆర్. శ్యామరావు, విధానసభడిప్యూటీ స్పీకర్ శ్రీ రహమత్‌అలీ, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఎం. హాషిం, నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, శాసనసభ్యులు శ్రీయుతులు నాగం కృష్ణారావు, రామదేవ్, ఎన్. లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యుడు శ్రీ వై. ఎస్. రావు పెక్కుమంది మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు రామగోపాల్ పేటలోని శ్రీ వెంకయ్య ఇంటికివెళ్ళి కుటుంబసభ్యులకు తమ సానుభూతిని తెలియజేసారు.

నేటి సాయంత్రం అంత్యక్రియలుజరిగినవి

ఉభయ కాంగ్రెస్‌పార్టీల విలీనీకరణకు సూచన

ఆర (బీహార్) నవంబరు 1 (హి.స)

సంస్థాకాంగ్రెస్ అధికారకాంగ్రెస్ పార్టీలమధ్య ఇక ఇప్పుడు సైద్ధాంతిక విభేదాలే కాబట్టి ఉభయపార్టీల విలీనీకరణ జరగాలని కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి డాక్టర్ లాంసుభాగ్‌సింగ్ నేడిక్కడ సూచించారు.

ఏసమస్యపై కాంగ్రెసు సంస్థాకాంగ్రెసునుండిపోయిందో అది ఈనాడు సమస్యగా లేదని ఆయన అన్నారు.

స్వర్గీయ కామరాజ్ కాంగ్రెస్ విధానం ఎప్పుడూ సమర్థిస్తూ ఉండేవారని శ్రీ లాంసుభాగ్‌సింగ్ అన్నారు. కామరాజ్ సిద్ధాంతాన్ని సమర్థించేవారూ కాంగ్రెస్ అదర్శాలపట్ల విశ్వాసంకలవారూ ఏకమై కలిసి పనిచేయడానికి నిర్ధంకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్‌సంస్థను ఇంకా పటిష్టంచేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం అవసరమని ఆయన సూచించారు. ఈనాడు తనపార్టీ బ్యాంకుల అధ్యక్షులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కామరాజ్ స్మారక తపాలా బిళ్ళ

మద్రాస్, నవంబర్ 1

1976 జూలై 15వ తేదీన స్వర్గీయ కామరాజ్ సంస్మరణ తపాలా బిళ్ళను విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించినట్లు ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి నిన్న విధాన పరిషత్తులో వెల్లడించారు.

వర్షంవల్ల వాడివద్ద రైల్వేలైన క్రుంగిన సంఘటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 1

షోలాపూర్ డివిజన్‌లో రెండు రోజులుగా ఎడతెరపిగా కురుస్తున్న వర్షాల ఫలితంగా నాగోసూర్-బోరోటీ స్టేషన్ల మధ్య రైలుమార్గం క్రుంగిపోయింది. వర్షం ఇంకా కురుస్తున్నందువల్ల మరమ్మతు పని చురుకుగా సాగడంలేదు. ఈ మార్గానవెళ్లే రైళ్ళను వేరే మార్గానికి మళ్లించారు.

రైల్వేలైను ఇక్కడ 46 అడుగుల ఎత్తుగల గట్టుపైగా పోతుంది. వర్షాలవల్ల ఈగట్టు క్రుంగిపోయింది.

భారత అఫ్ఘాన్ ఒప్పందం

కాబూల్, నవంబర్ 1 (యు. ఎన్. ఐ.)

పారిశ్రామిక, వ్యావసాయక, ప్రజారోగ్య రంగాలలో ఉభయదేశాల మధ్య విస్తృతమైన సహకారానికి ఉద్దేశిస్తూ భారత అఫ్ఘానిస్తాన్‌లు నేడొక ఏడు గ్రా ఒప్పందంపై సంతకాలు చేశాయి.

భారత విదేశాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ బుధవారంనుండి అఫ్ఘాన్‌లో పర్యటనను ముగించిన సందర్భంగా ఈఒప్పందంపై సంతకాలు జరిగాయి. భారతదేశం తరపున శ్రీ వై. బి. చవాన్ అఫ్ఘానిస్తాన్ తరపున ఆ దేశపు ప్రణాళికాశాఖమంత్రి అలీఅహమద్ ఖుర్రమ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.

చవాన్ టెహరాన్ చేరిక

భారత విదేశాంగమంత్రి శ్రీచవాన్ నేడు కాబూల్‌నుండి టెహరాన్‌కు చేరుకున్నారు. ఆయన టెహరాన్‌లో నాలుగు రోజులపాటు పర్యటిస్తారు.

పార్లమెంటుల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న ప్రతిపక్షాల వైఖరి

కామన్వెల్తు సభలో వివిధ దేశాల ప్రతినిధుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 1 (యు.ఎన్.ఐ.)

ప్రజాస్వామిక దేశాలలోని పార్లమెంటుల అధికారానికి ప్రతిష్ఠకు దేశంలోపల, విదేశాలనుండి ఎదురౌతున్న ప్రమాదాల పట్ల ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీలు అవలంబిస్తున్న ప్రభుత్వ వ్యతిరేక వైఖరి పట్ల ఇండియా మున్నగు దేశాలు ఆందోళన వెలిబుచ్చాయి. కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు విస్తృత సమావేశంలో "పార్లమెంటుకు ఎదురౌతున్న సవాళ్ళు" అనే అంశంపై నేడు చర్చలో పాల్గొంటూ ఈ దేశాలు ఈవిధంగా ఆందోళన వెలిబుచ్చాయి.

భారతదేశపుప్రతినిధి శ్రీ ఓమ్ మెహతా మాట్లాడుతూ ప్రభుత్వంచేసే ప్రతిదానినీ వ్యతిరేకించడానికే ప్రతిపక్షపాత్ర పరిమితం కారాదన్న బ్రిటన్ ప్రతినిధి వాదనను సమర్థించారు. ప్రభుత్వ చర్యలను అదేపనిగా ఖండించే మన సత్వాని ప్రతిపక్షాలు విడనాడాలని ప్రభుత్వం ప్రగతిశీలక విధానాలను అవలంబించినప్పుడు వాటిని బలపరచడం అలవరచుకోవాలని శ్రీ మెహతా సూచించారు.

ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా పని చేయడంవల్ల, అది ప్రభుత్వాన్నే తాను అదుపులో ఉంచుకోగలగడమేగాక, అది

(మిగతా 2వ పేజీలో)

దీపావళికి మీ పిల్లలకు మంచి దుస్తులు ఖరీదు చేయండి!
అందమైన అధునాతన డిజైనుల రెడీమేడ్ దుస్తులను ఖరీదుచేయండి!
నవరంగ్ లేడీస్ అండ్ చిల్డ్రన్స్‌వేర్
NAVRANG
LADIES & CHILDRENS WEAR

మెట్రో ఎస్టేట్ షాపింగ్‌సెంటర్, అబిడ్‌రోడ్, హైదరాబాదు
ఈరోజు మా షాపు తెరిచి వుంటుంది.

వెంపుపెట్లు కొనుగోలు నిర్బంధాల రద్దుకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

కరీంనగర్, నవంబర్ 1 (హిన)

విద్యుచ్ఛక్తి పంపుసెట్లు రైతులు కొనుగోలు చేయటంలో ప్రభుత్వం విధించిన నిర్బంధాలను రద్దుచేయాలని జిల్లా భూమి తనఖా బ్యాంకుల అధ్యక్షులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మురికి పట్టణం

కర్నూలు పట్టణం జిల్లాలోకెల్ల మురికి పట్టణమని ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు అన్నారు.

ఆయన పట్టణంలో వివిధ ప్రాంతాలలో నిన్న పర్యటించారు.

పౌరుల ప్రయోజనాల దృష్ట్యా ఈ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దడానికి వెనువెంటనే చర్యలు చేపట్టవలసిందని ఆయన కలెక్టరుకు మున్సిపల్ అధికారులకు సూచించారు.

పంచాంగం

ఆదివారం-నవంబరు 2

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామసంవత్సర ఆశ్వయుజ కృష్ణ చతుర్దశి రాత్రి గం॥ 9-48 నిల వరకు. తదుపరి అమావాస్య. చిత్త రాత్రి గం. 1-58 నిల వరకు. తర్వాత స్వాతి వర్జ్యం ఉదయం గం. 11-39 నిల నుండి మధ్యాహ్నం గం. 1-05 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, సెక్యురిటీకూ. క్రీడారంగ సంబంధ విషయములకూ, శుభము. కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, శుభము కాదు.

వ్యాపారరంగం:-వెండి బంగారములు, స్టాకులు, షేర్ల ధర తగ్గును. నూనెలు, నూనెగింజలు, వస్త్రి, జనవనర, యదాతథముగా నుండును.

ఆంధ్రభూమి

ఆదివారం, నవంబర్ 2

మద్యపాన సమస్య

కర్నూలులో రాయలసీమ రాజకీయ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు గారు మద్య నిషేధ సమస్య గురించి ప్రస్తావించారు:- రాష్ట్రంలో మద్యనిషేధాన్ని మెట్లు మెట్లుగా అమలు జరపడానికి ప్రభుత్వం నిశ్చయించినదన్నారు:-ఎక్సైజ్ ఆదాయం గత సంవత్సరం 62కోట్లుకాగా, అదివర్తమాన సంవత్సరంలో 82 కోట్లకు పెరిగిందన్నారు:- ఒక్క సంవత్సరంలో ఆదాయం అంత హెచ్చినదంటే రాష్ట్రంలో మద్యపానం దినదినాభివృద్ధిచెందుతున్నదన్న మాట:-ఉన్నతాధికార వర్గాలలో మద్యపానంఅనేది ఒక ఫ్యాషన్‌గా స్థిరపడిందన్నారు ముఖ్యమంత్రి:- మద్యపానీయ సరఫరాలేని విందు వినోదాలనేవి లేనిస్థితి వచ్చింది:- పేద ప్రజలలో కంటె ధనికవర్గాలలో మద్యపాన వ్యసనం బాగా విస్తరిస్తున్నది:- అదే సభలో పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కోట పున్నయ్య గారు ప్రసంగిస్తూ మద్యపానం అలవాటున్న కాంగ్రెస్ సభ్యులను పార్టీనుండి బహిష్కరించాలని సూచించారు.

క్రిందటి నెలారంభంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారు ప్రకటించిన 12 సూత్రాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని మన రాష్ట్రంలోకూడా మద్య నిషేధం క్రమంగా ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నిశ్చయించారు:- మద్యపాన వ్యసనం ధనిక వర్గాలలో ప్రబలుతున్నదనే మాటయదార్థం:-ముఖ్యంగా అది నడమంత్రపుసిరి సంక్రమించిన వారిని గట్టిగా పట్టుకుంటున్నది:- అలాంటివర్గాల వారి దగ్గర సునాయాసంగా సేకరించినగుప్తధనం పుష్కలంగా ఉన్నది కనుక కొత్త వ్యసనాలు అలవరచుకుంటున్నారు. సుమారు 15 సంవత్సరాల క్రితం వెలువడిన టేక్ చంద్ కమిషన్ నివేదికలో ఇదే అంశం ఉటంకించబడింది:- సంఘంలో ఉన్నతులుగా చలామణీఅవుతున్న అధికారులు రాజకీయ వ్యవహర్తలూ మొదలైన పైదేలు ఈ వ్యసనానికి అధికంగా లోబడుతున్నారని ఆ నివేదిక పేర్కొన్నది:- నివేదిక వెలువడిన 15 సంవత్సరాల తరువాత నేటి పరిస్థితి ఇంకా ఘోరంగా ఉన్నది:-ముఖ్యంగా కడచిన ఐదారు సంవత్సరాలలో నగరాలలోనూ, పట్టణాలలోనూ బ్రాందీసాపులసంఖ్య పుంఖానుపుంఖమౌతున్నది. అలాగే బీరూ,విస్కీ,బ్రాందీ మొదలైన వాటిని ఉత్పత్తి చేసే డిస్టిలరీల సంఖ్యజోరుగా పెరుగుతున్నది:-ప్రభుత్వాలు అలాంటి కొత్త డిస్టిలరీలకు రెండు చేతులా లైసెన్సులు ఇచ్చిపారేస్తున్నాయి:-మత్తు పానీయాల ఉత్పత్తి ఇంతవిస్తారంగా జరుగుతూ ఉంటే వాటి వినియోగాన్ని మాత్రం తగ్గించడం ఎలా సాధ్యం:- ఇప్పుడు ఈ పరిణామాన్ని వెనక్కి మళ్ళించాలి:-కొత్త బ్రాందీలకు 'బార్'లకూ అదనంగా లైసెన్సులు ఇవ్వకపోయినా ఇప్పుడున్న వాటికే గిరాకీ ఎక్కువవుతుంది:- అంచేత క్రమక్రమంగా మత్తుపానీయాల ఉత్పత్తి తగ్గించే ఏర్పాటు చేయాలి:- ఉత్పత్తి కొనసాగుతున్నంతకాలం సరుకు వినియోగమౌతూ ఉంటుంది. పోనీ ఈ ఉత్పత్తినంతటినీ ఎగుమతి చేద్దామనుకున్నా మన సరుకుకి విదేశాలలోఅంతగా గిరాకీ ఉన్నట్టు కనపడదు.

బ్రిటిష్‌వారింకా మనల్ని పరిపాలిస్తున్న రోజులలో, 1937 లో మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రి వర్గాలేర్పడ్డాయి:-అవిరాష్ట్రం తర్వాత రాష్ట్రంలో పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాయి:- స్వాతంత్ర్యం తరువాత రాష్ట్రప్రభుత్వాలు క్రమక్రమంగా మద్య నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేసాయి:- ఇప్పుడు మద్యపానసమస్య ముదురుపాకాన వచ్చిపడింది:- ఈ దుష్పరిణామాన్ని అరికట్టడానికే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీగారు 12 సూత్రాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు:- సంపూర్ణ మద్య నిషేధం కోసం గాంధీజీ తన యావజ్జీవితం కృషిచేసారు:- సామ్యవాద సరళి సమాజ స్థాపనా కృషిలో మద్య నిషేధంఅంతర్భాగంగాఉంటే తప్ప అది విజయం కాదు:- దీనికి తరుణోపాయంఒక్కటే. ముఖ్యంగా ముందు విద్యావంతులలోనూ, మేధావి వర్గాలలోనూ సంపన్న వర్గాలలోనూ కూలంకషంగా మార్పు వచ్చి వాళ్ళు సాంఘిక చైతన్యం,సాంఘిక బాధ్యత అలవరచుకోవాలి:- తక్కినవర్గాలకు వాళ్ళు మార్గ దర్శకులు కావాలి:- ఈలోగా ప్రభుత్వం చేయవలసిందికూడా చాలా ఉంది. కొత్తడిస్టిలరీలకు లైసెన్సులు మంజూరుచేయరాదు:-కొత్త బ్రాందీషాపులు తెరవడాన్ని అనుమతించరాదు:- మత్తుపానీయాల శ్రేష్ఠతను వివరిస్తూ వెలువడే వ్యాపార ప్రకటనలను నిషేధించాలి:- నేటి యువతరంలో కొందరు కూడా మద్యపాన ప్రలోభానికి లోనుకావడం దురదృష్టం:-కనీసంయువతరాన్ని కాపాడటానికైనా గట్టి చర్యలు అవసరం.

వంద డిప్యూటీ సివిల్‌సర్జన్ల ఉద్యోగాలసృష్టిస్తూ ఉత్తర్వు

హైదరాబాద్, నవంబర్ 1 (యు.ఎన్.ఐ)

వంద డిప్యూటీ సివిల్‌సర్జన్ల ఉద్యోగాలను సృష్టిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినది.

ఈ ఉత్తర్వులు నేటినుండి అమలులోకి వచ్చాయి. ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ విషయంచెబుతూ సివిల్ సర్జన్లు అసిస్టెంట్ సివిల్‌సర్జన్లకు మధ్య కొత్తగా ఈ కేడర్‌ను సృష్టించినట్లు చెప్పారు.

గ్రామాలలో వైద్యసౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలలో భాగంగా రెండువందలమంది ఆర్.ఎం.పి. (రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు)లను తక్షణం నియమించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. వీరిలో వందమంది ఇంగ్లీషు వైద్యంచేసేవారు. 50 మంది ఆయుర్వేద వైద్యులు, 40 మంది హోమియోపతి వైద్యులు పదిమంది యునానీవైద్యులు ఉంటారు.

పారిశుద్ధ్యపాలన శిక్షణ సంస్థను నగరంలో ఏర్పాటుచేయాలని కేంద్రం విజ్ఞప్తి చేసినట్లు కూడా ఆయన చెప్పారు.

ఎడమకుడిఅయితే పొరపాటు లేదు

చండీగఢ్, నవంబర్ 1

సాధారణంగా గుండెఎడమవైపు ఉంటుంది కాని పంజాబ్,హర్యానా,హిమాచల్ ప్రదేశ్‌లలో పెక్కుమందికి గుండె కుడివైపున ఉన్నట్టు వైద్యులు కనుగొన్నారు. వారందరు సుఖంగా జీవితం గడుపుతున్నారు.

తమకు గుండె కుడివైపున ఉన్నదనే విషయం డాక్టర్లు చెప్పేవరకు వారికి తెలియదు. ఏదో ఒకజబ్బువచ్చి దానికోసం ఎక్స్‌రే చేయించుకున్నప్పుడు లేదా డాక్టర్‌తో పరీక్షచేయించుకున్నప్పుడు ఈ విషయం బయటపడుతున్నది.

ఈ విధంగా కొందరికి గుండె మాత్రమే ఎడుమవైపున ఉంటూ ఉండగా మరికొందరికి కాలేయము స్ప్లీన్ ఉండవలసినచోట ఉండకుండా కుడుమవైపున ఉన్నదని డాక్టర్ పరీక్ష చెప్పారు.

బీరుట్‌లో ప్రశాంత పరిస్థితి

బీరుట్, నవంబర్ 1 (యు.పి.ఐ)

ఏడు వారాలుగా బీరుట్ వీధుల్లో సాగుతున్న అంతర్యుద్ధం నిన్న మునిసిప్రశాంత పరిస్థితులు నెలకొన్నట్టు యు.పి.ఐ వార్తా సంస్థ పేర్కొన్నది. శాంతి ఒప్పందం అమలు చేయడానికి భద్రతాదళాలు చురుగ్గా కర్యలు గైకొంటున్నాయి.

ఈ వారం రోజుల యుద్ధంలో దాదాపు 350మంది మరణించిఉంటారని అంచనా. కాగా సెప్టెంబర్ మధ్య భాగం నుండి ఇంతవరకు వెయ్యి మంది ఈ అంతర్యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. 2400 మంది క్షతగాత్రులయ్యారు.

సేవాదృష్టితో పని చేయాలని వైద్యులకు సలహా

కర్నూలు, నవంబరు 1 (యు. ఎన్. ఐ.)

వైద్యులు సేవా దృక్పథంతో పని చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హితవు చెప్పారు. గ్రామీణులకు చాలినంత వైద్యసౌకర్యాలు కల్పించేందుకై వైద్యవృత్తిలో ఉన్నవారు గ్రామాలలో పని చేసేందుకు ముందుకు రావాలని కూడా ఆయన కోరారు.

నిన్న ఇక్కడ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టమ్ విభాగాన్ని, పట్టణ ప్రాంతాల్లో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల కేంద్రాలకి ఆయన ప్రారంభోత్సవం చేశారు. వైద్యసౌకర్యాలకోసం కోట్లకొద్దీ రూపాయలు వెచ్చించినప్పటికీ గ్రామాలలో చాలినంతగా వైద్యసౌకర్యాలు అందుబాటులోలేనందుకు ఆయన విచారం వ్యక్తపరచారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు ఆసుపత్రిలో అత్యవసర శస్త్రచికిత్సాకేంద్రానికి ప్రారంభోత్సవంచేశారు అంటనగరాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు కూడా బదిలీ ఉత్తర్వులు ఇస్తారని శ్రీ రాజమల్లువిలేకరులకు చెప్పారు. ఆసుపత్రిపాలనా యంత్రాంగాన్ని మెరుగుపరచడానికి ఈ బదిలీ ఉత్తర్వులు ఇస్తున్నట్టు ఆయన వివరించారు.

సంజీవయ్య కాంస్య విగ్రహం ఆవిష్కరణ

కర్నూలులో మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్గీయ సంజీవయ్య కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆవిష్కరించారు.

కర్నూలు జిల్లాలో పట్టాల పంపిణీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
కర్నూలు, నవంబర్ 1

కర్నూలు తాలూకాకు చెందిన కొనుగోలీలు ఇతర వెనుకబడిన తరగతులవారికి ముఖ్యమంత్రి 258 ఇళ్ళ స్థలాలు, 207 భూమిపట్టాలు పంపిణీచేశారు.ఆత్మకూరు, నంద్యాలాకాలోని వెనుకబడిన తరగతుల వారికి 78 ఇళ్ళస్థలాలుకూడా పంపిణీ చేశారు.

లక్ష 82 వేల విలువచేసే 137 పాడి పశువులు, రెండులక్షల 65 వేల విలువ చేసే గొర్రెలు, రెండు లారీలు, 12 కుట్టు మిషన్లుకూడాముఖ్యమంత్రిపంపిణీచేశారు.

పంచాయతీరాజ్ రజతోత్సవాల సందర్భంలో 10 వేల ఇళ్ళస్థలాలు పంపిణీ చేయనున్నట్టు ముఖ్యమంత్రిప్రకటించారు.

ఉత్పత్తి దేశాల సంస్థల ఏర్పాటు ప్రతిపాదన

కామన్వెల్త్ సభలో సమర్థన

న్యూఢిల్లీ, నవంబర్ 1 (యు.ఎన్.ఐ)

జనవనర, రబ్బరు మున్నగు వాటికి ఉత్పత్తిదేశాల సంస్థలు ఏర్పడాలనే ప్రతిపాదనను ఇండియా, ఇతర వర్తమాన దేశాలు గట్టిగా సమర్థించాయి.

కామన్వెల్త్ 21వ మహాసభ సందర్భంగా "ఉత్పత్తిలేక వినియోగ దేశాల సంస్థలు ప్రాంతీయ ఆర్థికవ్యవస్థలు"అనే అంశంపై నిన్న ఇక్కడి జరిగిన పబ్లిక్ సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ ఇంద్రజిత్ గుప్తా పాల్గొన్నారు.

ఉత్పత్తి దేశాలు కలిసి ఏర్పడే ప్రతి సంస్థనూ వినియోగ దేశాల ప్రయోజనాలను దెబ్బతీసేటట్లుగా భావించరాదని శ్రీ ఇంద్రజిత్‌గుప్తా అన్నారు.

ఇట్టి సంస్థల ఏర్పాటు ద్వారా తమసరకులకు అధిక ధరలను పొందాలనేది ఉత్పత్తి దేశాల ఉద్దేశంకావచ్చు. ఎప్పుడు కాలంపాటు వాటి ధరలు స్థిరంగా ఉంచాలన్నదే ఈ సంస్థల ఏర్పాటు లక్ష్యమనీ శ్రీ గుప్తా అన్నారు.

అయితే ఈ విషయాలపై 6 గంటల పాటు సాగిన చర్చలో సంపన్నదేశాల ప్రతినిధులు ఈ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనను వ్యతిరేకించారు. చమురు ఉత్పత్తి ఎగుమతి దేశాల సంస్థ ఏర్పాటు, చమురు వినియోగ దేశాల ఆర్థికస్థితిని దెబ్బతీసిందని వీరు పేర్కొన్నారు. ఈ సంస్థ చర్యలను వీరు ఖండించారు. అయితే ఇండియా, మలేసియా, వర్తమాన దేశాలు ఇందుకు సిద్ధంకాలేదు.

ఆకాశనగర్‌లో పోలీసుల శ్రమదానం

హైదరాబాద్, నవంబర్ 1 (పి.టి.ఐ)

నగరం శివార్లలోని ఆకాశనగర్ గ్రామంలో పోలీసుల శ్రమదానం కార్యక్రమానికి రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు.

సామిక సంక్షేమ కృషిలో పోలీసులు పాలుపంచుకోవడానికి ఉద్దేశించిన ఈ పథకం తొలిసారిగా ఈ గ్రామంలో ప్రారంభమయింది. ఈ శ్రమదాన కార్యక్రమం క్రింద రోడ్లు వేయడం, మురుగు పారుదల వసతులను కల్పించడం వంటి స్వచ్ఛంద సేవలను పోలీసులు నిర్వహిస్తారు.

ఈ సందర్భంగా శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ "పోలీసులు సంక్షేమ పనులు చేసే వారు మాత్రమే కారని సంఘంలో వారు కూడా భాగస్వాములేనని" అన్నారు. ప్రజాసేవకు పోలీసులు ఎప్పుడైనా సిద్ధమే అన్న మంచి పేరు సంపాదించాలని 'తక్కువ మాటలు ఎక్కువ చేతలు' వారి లక్ష్యం కావాలని ఐ.జి. ఉద్బోధించారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. పాయి మాట్లాడుతూ పోలీసుల కృషికి స్థానిక ప్రజలుకూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు తమంతట తాముగా జనంలో కలవడానికి ఎలాంటి అభ్యంతరాలుఉండబోవనిఆయనఅన్నారు.

కమాండెంట్ శ్రీ ఎం. వెంకట్రామరెడ్డి పోలీసు విభాగం సేవలను, శ్రమదానం కార్యక్రమాలను వివరించారు.

మధుమేహరోగులు అన్నం తినవచ్చు

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి.టి.ఐ)

మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్నం మానుకొని గోధుమరొట్టెలు రాగులి వంటకాలు తినవలసిన అవసరం లేదనీ విద్యుం, గోధుమలు రాగులు ఈమూడురకాల ధాన్యాలలో కార్బొహైడ్రేట్లు సమృద్ధిగానే ఉన్నాయనీ, శేరలేదనీ మద్రాసులోని మధుమేహ వ్యాధి చికిత్సాకేంద్రం డాక్టర్ ఏ. రామచంద్రన్ ఎం. విశ్వనాథన్ ఒకవ్యాసంలో తెలియచేశారు.

"అన్నం మానుకున్నాముకదాఇక పరవలేదన్న నిశ్చింతతో గోధుమలు కొగులు రెట్టింపుతింటే అది ఆత్మవంచనయే కాగలదు."

ఆహారనియమాలద్వారాతన్వాదిని తగ్గించుకోదలచుకున్నప్పుడు మనము తీసుకొంటున్న ఆహారంలో మొత్తం ఎన్నికాలరీలు ఉన్నది లెక్కవేసి కొనిచూచి పరిమితంగా తీసుకోవాలి.

"పరిమిత్యం అన్నంతినేవారు ఒక పరిమితి ప్రకారం నియమంగా తింటే మధుమేహాన్ని సులభంగా తగ్గించుకోవచ్చు" అని ఈ డాక్టర్లు చెప్పారు.

షాబాజిగూడాలో పూరిపాకలకు నష్టం

సికిందరాబాద్, నవంబర్ 1

ఇటీవలి వర్షాలకు షాబాజిగూడా, జమిస్తాన్‌పురా ప్రాంతాలలో దాదాపు వంద పూరిపాకలుకూలిపోయినట్లు షాబాజిగూడా అభివృద్ధి సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ రంగనాయర్ శ్రీ ఎం.ఎ. రూప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అధికార అనధికారులలో కలసి వారు ఆయా ప్రాంతాలను సందర్శించారు.

1985 నాటికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 1 (యు. ఎన్ ఐ.)

విజయనగర్ (కర్నాటక), విశాఖపట్టణాలలో నెలకొల్పదలచిన ఉక్కుకర్మాగారాలు 1985 నాటికి ఉత్పత్తి ప్రారంభించవచ్చనీ, అయితే ఇది "వనరుల లభ్యం" అవకాశాలపై ఆధారపడి ఉంటుందని కేంద్ర ఉక్కుగనులశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నిన్న ఇక్కడ వెల్లడించారు. స్థానిక ఆడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయాన్ని చెప్పారు.

ఈ రెండు ఫ్యాక్టరీలకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలు తయారవుతున్నాయనీ, ప్రస్తుత సూచనలను బట్టి ఈ ఫ్యాక్టరీలు నిర్ధారితలో 30లక్షల టన్నుల ఉత్పాదక స్థాయికి చేరుకోవచ్చునని ఆయన చెప్పారు.

ఈ రెండు ఫ్యాక్టరీలతోపాటు సేలం ఫ్యాక్టరీ విస్తరణకు కూడా పూర్తిగా స్థానిక వనరులనే ఉపయోగించనున్నట్టు శ్రీ యాదవ్ వెల్లడించారు.

విశాఖజిలాలో రేవిడి ఉత్తమ పంచాయతీ

విశాఖపట్టణం, నవంబర్ 1 (యు.ఎన్.ఐ)

1973-78 సంవత్సరాలకి భీమునిపట్నం పంచాయతి సమితిలోని రేవిడి గ్రామ పంచాయతీని విశాఖపట్నంజిల్లాలో ఉత్తమ పంచాయతీగా నిర్ణయించారు.

భోగాపురం పంచాయతి సమితిలోని పొన్నాడ గ్రామపంచాయతిని ద్వితీయ ఉత్తమ పంచాయతిగా నిర్ణయించారు.

రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ జి. బాలకృష్ణమూర్తి నిన్న ఈ సంగతి ఒక పత్రికా ప్రకటనలో చెప్పారు.

నవంబరు 19న రాష్ట్రంలో 175 బాలవాడీల ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 1

శిశు సంక్షేమ కార్యక్రమాలక్రింద నవంబరు 19వ తేదీన రాష్ట్రంలోని 21 జిల్లాలలో 175 బాలవాడీలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతీసికొన్న నిర్ణయం పట్ల రాష్ట్ర శిశుసంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. తిరుమలరావు హర్షం ప్రకటించారు. ఈ బాలవాడీల ఏర్పాటువల్ల బాలసేవిక శిక్షణ పొందిన మహిళలకు తక్షణం ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు.

ఆసుపత్రి నిర్మాణానికి ఆంధుని విరాళం

కర్నూలు, నవంబర్ 1

ఆనంతపురంజిల్లాలో రాయదుర్గ్ తాలూకాకు చెందిన గొనిహాళ్ గ్రామంలో ఆసుపత్రి నిర్మాణానికై శ్రీ చినతిమ్మారెడ్డి అనే అందవయోవృద్ధుడు నిన్నలక్ష రూపాయలు విరాళంగా ఇచ్చాడు.

కర్నూలులో జరిగిన ఒకసమావేశంలో ఈ విషయాన్ని రాష్ట్ర విధాన పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎన్. వెంకట సుబ్బయ్య వెల్లడించారు.

సంపన్న రాజ్యాల రుణ సహాయ విధానంపై కామన్వెల్త్ పార్లమెంటరీ సభలో విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 1 (పి.టి.ఐ)

రుణాల తిరిగి చెల్లింపు విషయంలో వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ సందర్భంగా కామన్వెల్త్ 21వ మహాసభలో విమర్శకు గురైనాయి.

సంపన్న దేశాలు రుణసహాయం క్రింద వర్తమాన దేశాలకు వివిధరకాల పరికరాలను ఇస్తున్నాయనీ, రుణంపొందే దేశాలలోని స్థానిక పరిస్థితులలో పరిచయంలేని నిపుణులను పంపిస్తున్నాయనీ లెనెథో దేశపు ప్రతినిధి విమర్శించారు. ఈకారణంగా, ఆరుణంతో నిర్మించిన ప్రాజెక్టులు ఆ రుణాన్ని తిరిగి చెల్లింపడం ప్రారంభించే నాటికే ఒక పైపునుండి మరొకపైపుకు దెబ్బతినడం మొదలెడుతున్నాయని ఆయన అన్నారు. వాటి మరమత్తుల క్రింద బడుగుదేశాలు అవసరమైనదానికన్నా ఎక్కువ డబ్బుపెట్టవలసి వస్తున్నదనీ అదే సందర్భంలో రుణం తిరిగి చెల్లింపుభారం వారినిమరింతగాకృంగదీస్తున్నదనీ ఆయన అన్నారు.

ఈ ప్రతినిధి అభిప్రాయాన్ని గాంబియా ప్రతినిధి గట్టిగా బలపరిచారు. సంపన్న దేశాలు ఇస్తున్న రుణాలు వర్తమానదేశాల ఆర్థిక స్థితిని విపరీతంగా దెబ్బతీస్తున్నాయని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

సంపన్న దేశాలు తమ రాజకీయ ప్రయోజనాలతో ముడిపెట్టి రుణాలను ఇస్తున్నాయనికూడా ఈమూడు దేశాల ప్రతినిధులు పిర్యాదుచేశారు.

తాము రుణసహాయంచేసే ప్రాజెక్టుల నిర్మాణానికై తమ స్వంత నిపుణులనే పంపిస్తుంటాయని అటుపంపిస్తుంటే వారికి రుణస్వీకర్తలైన దేశాలలోని పరిస్థితులతోనూ అవసరాలతోనూ పరిచయంలేక ఆ ప్రాజెక్టుల లోపభూయిష్టంగా తయారౌతున్నాయనీ వారు పేర్కొన్నారు.

భారతదేశ ప్రతినిధి శ్రీ వి.వి. రాజా మాట్లాడుతూ విదేశీ రుణాల సమస్య ఏ స్థాయిని ఉన్నదీ వివరించారు. 1972లో మొత్తం 81 వర్తమానదేశాలు 8800 కోట్ల డాలర్లు అప్పుచేశాయని శ్రీ వి. వి. రాజా చెప్పారు. ఈ దేశాల అవసరాలతోపోల్చి చూసుకుంటే ఇదెంతో పెద్ద మొత్తం కాదని ఆయన అన్నారు.

గత మార్చి నెలనాటికి భారత దేశం పదేళ్లలకు 7000 కోట్లు రుణపడి ఉన్నదని ఆయన చెప్పారు.

వనరులు వర్తమాన దేశాలనుండి సంపన్న దేశాలకు పోతున్నాయా సంపన్న దేశాలనుండి వర్తమాన దేశాలకు వస్తున్నాయా ప్రస్తుత ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని కామన్వెల్త్ సదస్సే నిర్ణయించాలని శ్రీ వి. వి. రాజా సూచించారు.

వైమానికదళ సిబ్బందికి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం

న్యూఢిల్లీ, నవంబరు 1 (యు.ఎన్.ఐ)

భారత వైమానిక దళం సిబ్బందికి ఒక గ్రూప్ ఇన్సూరెన్సు పథకానికి విమాన దళాల ప్రధానాధికారి శ్రీ ఒ.పి. మెహరా నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ పథకం నేటి నుంచి అమలులోకి వస్తుంది.

భారత-ఇటలీవాణిజ్య ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, నవంబర్ 1 (యు.ఎన్.ఐ)

భారత-ఇటలీ దేశాల నూతన వాణిజ్య ఒప్పందంపై మొన్న ఇక్కడి పాడి సంతకాలు జరిగాయి. ఉభయ దేశాల ఉమ్మడి కమిషన్ గత మూడు రోజులుగా జరుపుతున్న చర్చలు నిన్న ఇక్కడ ముగిశాయి.

గొవాలో ఇరవై లక్షల టన్నుల ఉత్పాదక శక్తి గల ఇనుపగుళ్ల కర్మాగారాన్ని స్థాపించే విషయమై ఉభయ దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి.

ఈ ఫ్యాక్టరీ స్థాపన సాధ్యాసాధ్యాల విషయమై మిందుగా పరిశీలన జరిపి, వాటి పరిశీలనబట్టి తగిన వాటాలకోసం ఏర్పాట్లు కొనసాగింప వచ్చునని ఉభయ దేశాల అధికారులుఅంగీకారానికివచ్చారు.

పరీక్షలలో విద్యార్థులు తప్పడంపై దర్యాప్తు

మద్రాస్, నవంబర్ 1 (పి.టి.ఐ)

తమిళనాడు ప్రభుత్వం మార్చినెలలో నిర్వహించిన ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షలలో ఇరవై హైస్కూళ్ళకు చెందిన విద్యార్థులు పూర్తిగా పరీక్ష తప్పారని ఆ రాష్ట్రవిద్యామంత్రి శ్రీ వి.ఆర్. నెడుంచెజియన్ విధానపరిషత్ సమావేశంలో చెప్పారు.

38 హైస్కూళ్ళలో హాజరైన విద్యార్థులందరూ సూచనాతం కృతార్థులయ్యారని ఆయన పేర్కొన్నారు. కొన్ని స్కూళ్ళలో పూర్తిగా విద్యార్థులుఫెయిల్ కావడంపై విద్యాశాఖాధికారి దర్యాప్తుచేస్తున్నారని ఈ సందర్భంగా కొందరు ప్రధానోపాధ్యాయులను బదిలీచేయడంజరగగలదని ఆయన హెచ్చరించారు.

వెనుకబడిన వర్గాల సలహా సంఘ సమావేశం వాయిదా

హైదరాబాద్, నవంబర్ 1

నవంబరు 6వ తేదీన సెక్రటేరియట్ కమిటీహాలులో జరుగవలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సలహాసంఘం సమావేశం వాయిదా పడింది. ఈ సంఘం మళ్లీ సమావేశం అయ్యేతేదీ దాని సభ్యులకు తరువాత తెలుపుతారు.

'వైశ్య ప్రబోధిని' పత్రిక సంపాదకునికి సన్మానం

కోయిలకుంట్ల, నవంబర్ 1

కోయిలకుంట్ల ఆర్య వైశ్య సంఘం ప్రతిష్ఠించిన శ్రీ కన్యకా పరమేశ్వరీదేవి రజతోత్సవ వేడుకలు ఇటీవల వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వైశ్య ప్రబోధిని పత్రిక సంపాదకులు శ్రీ పి. లక్ష్మీకాంతం శ్రేష్ఠివి సంఘం సత్కరించింది.

ప్రతిపక్షాల అసహాయ వైఖరి

(1వ పేజీ తరువాయి)

కారదుర్వినియోగాన్ని అరికట్టగలుతాయనీ, తమ కోరికల కనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించేలాగున దానిపై ఒత్తిడి తీసుకురాగలుగుతాయని శ్రీ మెహతా అన్నారు.

రెండేరెండుపార్టీల విధానం అమలులోఉన్న దేశాలలో ప్రతిపక్షాల పని పాట్లు హాయిగా సాగుతున్నాయనీ, పలు పార్టీలున్న దేశాలలో మాత్రం ఈ పరిస్థితి లేదనీ శ్రీ మెహతా అన్నారు పలుపార్టీలున్న దేశాలలో ఆ పార్టీలలో దేని కీ ప్రజల మద్దతుసమంగాలేనిస్థితిలోపైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరచే బలంలేదనీ దీనితోఅవిపార్లమెంటులో ప్రతిపక్షాల స్థానాలలో కూర్చొని పార్లమెంటు ప్రతిష్టతు భంగం కలిగించే రీతిలో ప్రవర్తించడానికి పూనుకొంటున్నాయని శ్రీ మెహతా అన్నారు.

పద్నాలుగేళ్ల చీటికీ మాటికీ సాధారణ లెజిస్లేటివ్ కార్యకలాపాలకు ఆటంకం కలిగిస్తూ పార్లమెంటు ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తుంటాయని ఇదంతా పార్లమెంటుపై ప్రజలలో విశ్వాసం సన్నగిల్లడానికే దారితీస్తుందని శ్రీ మెహతా అన్నారు.

అసంగీకారాన్ని వ్యక్తం చేసేందుకు గల హక్కును మొత్తం పార్లమెంటరీ సంప్రదాయాన్ని నాశనంచేసేందుకు వినియోగించరాదని ఆయన అన్నారు.

శ్రీ మెహతా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలలో న్యాయస్థానాల పరిధులను గురించి కూడా ప్రస్తావించారు. ఈ సందర్భంలో పండిత నెహ్రూ మాటలను ఉదహరించారు.

"మొత్తం జాతికే ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటు స్వతంత్రాధికారం లక్ష్యంపై తీర్పుచెప్పే అధికారం సుప్రీం కోర్టుకుగానీ, ఇంకే న్యాయస్థానానికిగానీ లేదు" అని జవహర్‌లాల్ నెహ్రూ అన్న మాటలు అక్షరాలాసత్యమని శ్రీ మెహతా అన్నారు.

ఆకాశవాణి

సోమవారం
3-11-1975
శక 1897 కార్తీక 12

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6.00 వందేమాతరం 6-10 మంగళధ్వని కార్యక్రమ, వివరణ 6-20 భక్తిరంజని, 6-40 సూక్తిముక్తావళి 6-45 పాలెం పనులు 6-55 జంధ్యాల పమ్మళనం 7-15 సంస్కృత పరిచయం 7-30 చిత్రసీమ 7-45 దీపావళి గేయాలు 8-20పద్య తోరణం 8

ఆంధ్రభూమి వినోదాత్మసంచిక

ఆదివారం 2-11-1975

నాలెగూడు

"నాకూ బ్రతుకుకావాలి నిండైన జీవితం కావాలి హాయిగా తృప్తిగా ఈపిరి పీల్చుకునేస్వేచ్ఛకావాలి ఈ దానిన బ్రతుకువద్దు నాదిగాని యీ తిండి నాకు గాని యీ మనుష్యులక్రుత్రిమ మమతలు. ఏవీ నాకువద్దు.నా యీ ముప్పయిఏళ్ళ జీవితం? అబ్బా! అసలు నిసలేనక్కి.ఎంత వృధాచేసుకున్నాను! ఎంతగా ఓడిపోయాను! చీ, చీ. ఇక లాభంలేదు. ఇంక నేను ఉండలేను. గడచినకాలం చీ. చీ. ఎంతనీచం.దానినకంటే దానినగా హీనాతిహీనంగా కుక్కకన్నా తక్కువగా యీ పంచలో....."

కొండలు రాత్రి పన్నెండు గంటలకు యింట్లోనుండి బయటకువచ్చి ఒక్కసారి వెనుదిరిగి చూసాడు.అతనికి గతం కండ్ల ముందు కదలాడింది.

ప్రస్తుతం సబ్‌యిన్‌స్పెక్టర్ హోదాలో ఉన్న తన బావ రంగారావు ఒకప్పుడు పోలీస్‌కానిస్టేబుల్ రంగడు మాత్రమే! తన అక్క రావులమ్మను- ఎస్. ఐ అయినాక రమణిగా మార్చాడు.మేన తల్లిదన్ని,పైనకు ఆశపడకుండా పెండ్లిచేసుకున్నాడు రంగడు అలియాస్ రంగారావు.ఉన్నదిముద్దలే కనుక. అప్పటికే కొండలు అమ్మ అయ్యి చావడంతో "నువ్వూ హాలోనే రారా కొండలూ!" అన్నాడు. అక్క, బావ, యిద్దరూను! ఇప్పుడైతే తన పేరు కూడా కొండ్రావు అని చెప్పుకుంటున్నాడు.

రంగారావు కానిస్టేబుల్‌గా ఉన్నప్పుడు అంతా సవ్యంగానేఉంది, ఇంట్లో పిల్లా జెల్లా లేకపోవడంతో కొండలుకూడా ఏదేళ్ళ బుడతకు కాబట్టి ఆపనీ యీపనీ అందించడానికి, యింట్లో రావులమ్మఒకతే ఉన్నా, వీడు తోడుగా వామన గుంటలు తడడానికి పనికొచ్చాడు.

అలా కానిస్టేబుల్‌గానే యిద్దరు పిల్లలు పుట్టారు. సదరు రంగారావు అనబడే రంగడికి! కొండలికీ వామనగుంటలు అదే దెములేకుండా పోయింది, పిల్లల్ని అడించడం, మూతులు కడగడం, పక్క లేయడం, నిద్రపుచ్చడంతో సరిపోయేది.

ఆ తరువాతనే జమేదారు అయ్యాడు రంగడు. జమేదారు నుండి హెడ్‌లుగా మొత్తం ఓ పదేళ్ళు పనిచేసాడు. ఈ కాలంలోనే మరో నలుగురు పిల్లల్నికూడా కన్నాడు. మొత్తం ఆరగజను అయ్యాక- అబ్బో చాలామందయ్యారు అనుకొని అంతటితో ఆపేసాడు.అప్పటివరకూ, "మన్నెపువాళ్ళ"ని రాయించుకోబట్టి పిల్లలకు స్కూలుజీతాలు పుస్తకాలు అన్నీ ఫ్రీగా చేయించుకున్నాడు.

కొండలికి వీళ్ళను స్కూళ్ళకు పంపడం కూరగాయలుతేవడం, బాసన్లుకడగడం పనులలో సతమతమయ్యేవాడు. ఓ క్షణం తనను గురించిన ఆలోచనకూడాలేదు కాదు, కేవలం మీటనొక్కితే పనిజేసేయంత్రంలా సూర్యోదయానికి పనిలో మునిగిపోయేవాడు.

ఇలా ఉండగానే రాజ్యాంగంలో కొత్త సూత్రాలు వచ్చాయి. ఈ కొత్తవధకాలవల్ల నిమ్నకులాలవారికి మంచి అవకాశాలు లభించాయి. మన్యపోదని రంగడికి ఆమేనుగా ప్రమోషన్‌వచ్చింది. ప్రమోషన్ రావడంలోనే ఆ ఊరినుండి చాలా దూరంగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాడు.

అక్కడే రంగడు అమీన్‌సాబ్ రంగారావుగా రావులమ్మ-రమణిగా మారిపోయారు.పిల్లలంతా స్కూళ్ళకిపోతున్నారు.

కొండలికి పనిపరి ఎక్కువయింది.

రామమ్మగా ఉన్నప్పుడు రమణి పంటంతాచేసేది. పైగా చాలా బక్కగా ఉండేది. ఇప్పుడు భర్త పదవిపై మెట్టెక్కడంతో. తను మెట్టెక్కలేనంత లావయిపోయింది. హై.బి.పి అన్నాడు డాక్టరు ఒకటే ఆయాసం, పడుతూనే

రాజీవ

అన్నీ తింటూంటుంది. దానికితగినట్లు ఒకటే పుట్టాలు. అమీన్‌సాబుని డైరెక్టుగా చూడానికి వచ్చేకేసులు కొన్ని ట్రాన్స్‌ఫోర్‌ఛానల్ రమణి ద్వారా వచ్చేకేసులు కొన్ని! ఏకేసుకైనా, యింటికొచ్చినవాటికి చాయ్ అందివ్వాలి. రమణి డ్రాయింగు రూమునుండే అన్నీ జారీ చేస్తూంటుంది.

కొండలికి ఇపుడు వంటగది దాటి వచ్చే వీలులేదు. తయారుచేసిన టీ కూడా అందరికీ యివ్వడానికి కొండల్ని తేవడ్డని ఆంక్షపెట్టారు. కారణం ఏమిటి! "ఎవరు?" యితనంటే మరీ "పనివాడు" అనలేకపోతుంది-రావులమ్మ."ఓలమ్మా!" అంటూదేమో కొండలు అని మరో భయం తన పిల్లలు అరమరికనుండికి అమీన్‌సాబ్ పిల్లలహోదా బట్టలు, యితరమైన అలంకరణలు చేయడానికి చస్తూంటే యిక కొండలికి మంచిబట్టలు తొట్టిపనిచేయడం ఎలా సాధ్యం! చేసుకున్నవి కూడా మసితోనిండి ఉంటాయి!.

రానురాను కొండలు కూరగాయలతో బయటకు వెళ్ళినప్పుడంతా రంగారావు యింటికొచ్చి భార్యను తిట్టడం మొదలు పెట్టాడు. "వాడికెందుకు పంపావ్? నా బావమరిది అలా చదువు సంధ్యలేకుండా పకీరు వెధవలా తిరుగుతున్నాడంటే ఎంత తలవంపు! నీ అయ్య ఏ మిష్టుకపోయినా యీ కని మాత్రం అంటకట్టాడు!" అంటూ రోజంతా సాధిస్తూనే ఉండేవాడు రంగారావు

రంగడు రంగారావు అయ్యాక పన్నపోడు క్రిస్టియన్ అయిపోయాడు అదివారంరోజు పర్చిన్ ట్రిమ్‌గా తయారయి బక్కగా చర్చికి వెళ్ళటంమొదలు పెట్టాడు "రంగారావు" ఏమిటి-అంటే ముందుమేటు కావలం అపేరే ఉంచుకున్నా అనేవాడు. కాని అసలు కారణం రంగారావు సర్టిఫికెట్లలోపేర్లు ఏవీ మార్చలేదు, ఇలాగే ఉంటే సర్కిల్ ప్రమోషన్ రావచ్చుఅని! పిల్లల్నికూడా మిషన్ స్కూల్లోనే చేర్పించాడు. ఏదైనా హరిజనుల కేసువస్తే ఈరి పెద్దలముందు "యీ మాల వెధలతో పడలేమండీ! వట్టి బూర్జ్వా! అసలు మన దేశం యీ దరిద్రులవల్లే మునుకుపోకుండా వెనకే ఉంటోంది!" అనేవాడు విరగబడి నవ్వుతూ. బూర్జ్వా,రాస్కెల్స్ లాంటి ఇంగ్లీషు తిట్లుకూడా. ఇంగ్లీషు తెలుగు స్వయంబోధిని తెప్పించుకొని రాత్రిళ్ళు తమ వదిని పెళ్ళానికి కూడా నేర్పాడు రంగడు-ఉరఫ్-రంగారావు.

రంగారావు పెద్దబిడ్డకు యిరవైఏళ్ళొచ్చాయి. కొండలికి ముప్పయిఏళ్ళొచ్చాయి రంగారావుకన్న పెద్ద బిడ్డ బి.ఎ. పాసయినవుడు పనమైన పార్టీ ప్రముఖుడొకరి కిర్రుబిడ్డల్ని పిలిచింపజ్జాడు. ప్రార్థనలు చేయించాడు. తరువాత యం. ఎ. సీటు కోసం ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్నీ చేసాడు. పరిస్థితులు విద్యావిధానంలో కూడా చాలా మార్పులుతెచ్చాయి.తరగతిని బి.ఎ మార్కులు వేయించి పాసుచేసినట్లుగాలేదు. "పైన" "సీటు" "యాంయం" ఏదైనా తిన్నోట్లు, ఇవరకు తన ఉద్యోగానికి ఎసరు వచ్చేట్లు ఉంది.

ఈ ప్రయత్నాలు యీ తాపత్రయం చూసాకనే కొండలికి తన బ్రతుకేమిటి- తన భవిష్యత్తుఏమిటి! అన్న జిజ్ఞాసయలు దేరింది. తనగాని తన బావగాని ఉన్నపుటుంబం నుండి రాలేదు. వెనకేదైనా మడిచెక్కగాని తలదాచుకునేంతుకూడా జగాగాలేదు.

రంగారావు రంగడుగా ఉన్నప్పుడే తన సంగతి ఆలోచిస్తే ఎంతబాగుండేది. కనీసం కొండలికైనా తన భవిష్యత్తును గురించైన యీ ఆలోచన వచ్చిఉంటేయీ రోజు తాను ఒక ప్రశ్నకుగురుగా మిగిలి ఉండేవాడుకాదు. ఎన్నాళ్ళిలా పెండుగడిలో పంటచేస్తూ 'బా' లు తయారుచేస్తూ మగ్గిపోవడం! బయటకువెళ్ళితే పెద్దమోసి! యింట్లో వండించుకోవాడికి, తన వయస్సును శక్తిని వినియోగించుకున్నందుకు- నామోసి లేదు, తన భవిష్యత్తు సుతన సూరేశ్వరప్రభుకును, పాడుచేసినందుకు వారికి సిగ్గుబజ్జ కెందులేవు.అయినా పుట్టినకులాన్ని కులధర్మాన్ని కాదని, నిర

(మిగతా రేవ పేజీలో)

అహల్యాసంక్రందనములో కథాచమత్కృతి

దక్షిణాంధ్ర దేశమును మధుర, తంజావూరు రాజధానులుగా చోళ పాండ్య రాజ్యాలను పరిపాలించిన వారు నాయక రాజులు. విజయనగరం పీఠంపైన యదునున తెలుగు భాషనుగాని తెలుగు కవులనుగాని ఆదరించు రాజులు రేకపోయినప్పటికి ప్రజలు కళలకు గొప్పపుష్టియేర్పడినది. అట్టి సమయాన ఎక్కువాది నాయక రాజులు తెలుగు కవిపండితులను చేరదీసి ఆదరించి, వారిచేత కావ్యములను వ్రాయించి, అంకితము గొనుట మరి మహాపుణ్యము. వారు సాహిత్యానికి పట్టుకొమ్మలై కవులను పోషించుటలను తెలుగు సాహిత్యము, కనులు పునర్నవీన ముత్యాల పూలు పూసినవి. నాయక రాజులలో కొందరు సంస్కృతాంధ్రములందు గొప్ప పండితులే కావ్యరచనలు చేసిన వారుకూడ లేకపోలేదు. వారిలో రఘునాథ నాయకుడు అనగ కృష్ణరాయలు చెప్పుటలో సతిశయోక్తికాదేమో. విజయనగర రాజుల కాలంనాడు వెలిసిన కావ్యాలు నవరసాలందాన భోగిపైన పానల దీసిన జాతి రత్నాలైనవి. మరి నాయక రాజుల కాలంలో వెలసిన కావ్యాలు మధుర శృంగార రసబంధురాలై, తెనుగుమడి రావు సొంపు ఫలను సంతరించుకొన్నవని విమర్శకులు గుర్తించిరి. వారి యాసాన కవిగ్రామణులలో చేయి కూర వెంకటకవి తర్వాత యెన్నుదగినవాడు సముఖం వేంకటకృష్ణప్ప నాయకుడొకడు.

ఈ కవినంద్రుడు విజయరంగ రొక్కనాథుని సామంతుడని అతని వదనకైమసి భారతమువల్ల తెలియుచున్నది. ఈతని వర్ణకృతి అహల్యాసంక్రందనము కైమసి భారతమువలెతన యేలికకు అంకితమయక పోవుటను గల కారణాలు స్పష్టంగా తెలియుటలేదు. దాని ఈ కృతి నిర్మాణము జరిగినప్పుడు రాజు జీవించియుండక పోవచ్చునని విమర్శకులు తలంచుచున్నారు.

కృష్ణప్ప కావ్యరచన చేయుటలో ప్రత్యేక శ్రద్ధనుచూపినట్లు తెలియుచున్నది అనాడు వెలిసిన మధురకృంగార కావ్యాలలో ఏకచువిలాసము, తారాశశాంకము మొదలగు కృతులకు దీటుగా నిలుచుచున్నవి. ఈ కవి తన ప్రబంధమును కథా సంవిధానము గావించుటలో శృంగారం వెల్లి విరిసింది. అహల్యా పాత్రను మరుని కటారిగా మార్చి, తీర్చిదిద్దిన తీరు అతని కవితా వైభవానికి నిదర్శనమై నిలిచినది. ఆయన మలచిన యితివృత్తంలోని చమత్కారములను పరిశీలించుటయే ఈ వ్యాసం యొక్క ఉద్దేశము.

కృష్ణప్ప తనకాలం నాటికే ప్రచురంలో నున్న అహల్యేతివృత్తమును పురాణాల వల్ల తెలిసికొని యుండును. అహల్య పురాణ ప్రసిద్ధమైన స్త్రీ రత్నము. ఆమె కథ వాల్మీకి రామాయణమున బాలకాండ యందును, ఉత్తర కాండ యందును ఆవృత్తమైనది.అయితే అహల్య పాపము నకు ప్రాయశ్చిత్తము చెప్పబడినది తొలి కథ. ఇంద్ర పాపపరిహారమును ఆదేశించునది మరి కథ.

మిథిలాపురమున కేగుచు పట్టణ సమీపాన పాడుపడియున్న ఆశ్రమాన్ని చూచి యడిగిన రామ లక్ష్మణుల ప్రశ్నకు సమాధానమగు కౌశికుని గౌతమాహల్యల వృత్తాంతమును విన్పించును. ఇయ్యది నాల కాండ యందలి కిరా కథన వద్దతి. ఇక ఉత్తర కాండ కథ యిట్లున్నది: ఇంద్రజత్తు చేత బంధీ కృతుడై నయింద్రుని విడిపించి, బ్రహ్మ గౌతమ శాపఫల మనుభవించి తీరక తప్పదని దీనుడై నిలిచిన యింద్రునికి శాపకంచేసి పోవాసి చేస్తాడు. ఇది మరి యొక వద్దతి.

బ్రహ్మాండ పురాణంలో కూడ గౌతమాహల్యల దాంపత్యజీవితం వర్ణింపబడినది అందు కథ యిట్లున్నది: బ్రహ్మ మోహిని రూపమునకు ప్రతిగా అహల్యను సృజిస్తాడు. పిమ్మట ఆమెను గౌతముని సవర్యంకు నియోగిస్తాడు.ఆమె రూపం ఇంద్రాది దేవతలను ఆకర్షించుతుంది. అందు చేత వారామెను భార్యగా పడయగోరుదురు. బ్రహ్మ వారికొక పందెము పెట్టును.అందు గెలిచిన వారెవ్వరికైనను సరే, అహల్య భార్య కాగలదు. ఆ పందెములో భూ ప్రదక్షిణ చేసి, ముందుగా వచ్చిన వారు ఆ యమ్మల మిన్నను పాణి గ్రహణ చేయవచ్చును. భూ ప్రదక్షిణ కోసం దేవేంద్రాదులు పరుగులు తీస్తారు. గౌతమునికి ప్రసవిస్తున్న గోవు కనిపించింది. దానిని చుట్టివస్తే, భూమిని చుట్టినట్లేనని శ్రుతి ప్రమాణాలున్నవి. వెంటనే అతడు గోప్రదక్షిణచేసి, అజుని సన్నిధిని చేరుకొనును. తాను చేసిన పనిని తెలుపుకొనగా నలినగర్భుడు సంతసించెను. అహల్య గౌతముని భార్యయై పోయింది. రొప్పుకొంటువచ్చిన ఇంద్రునికి నిరాశకలిగింది. కాని అహల్యపుది ప్రేమ తీరిందికాదు.

రంగనాథరామాయణంలో కథ యింకో విధంగా రూపుదిద్దుకొంది. ఆ కవిపాలజన ప్రచారంలో నున్న అప్రసిద్ధమైనవీ; పురాణమూలక కవిపూలు అహల్యేతివృత్తంలో సొంపుమీరచినాడు. ఇంద్రుడు కోడిపై కూడా యుట, మునిశాపంవల్ల అహల్య శిలయగుట, నాకేశుడు సూర్యాభిడగుట-అను అంశాలు రంగనాథ రామాయణంలో చోటు చేసుకొన్నవి. సమముఖం వేంకటకృష్ణప్పనాయుడు వాటిని ఆధారముగా గైకొని, అహల్యేతి వృత్త నిర్మాణం పాత పద్ధతిని నాగించినిచో తన రచనకు జనరంజకము లభించదను తలంపుతో కథను శృంగార రసాయనకాలముగా నొక కొత్త మాసకో కలిగించు "అహల్య సంక్రందనము" అనుకావ్యం సాహితీ ప్రియులచేతకంఠించుట ప్రశంసనీయము. అందెనెనె చూపిన కథా వస్తు త్కారములు ఇక్కడ వివరింపకపోవుట సమంజసము కాదు.

అహల్యా సంక్రందనంలోని ఇతివృత్తం ముద్దుగా మూడు ఆశ్వాసాలలో ముడి పెట్టబడినది, ప్రబంధ కవుల పోకడల ననుసరించి కవిగారు అష్టాదశ వర్ణనలలో నొకటియైన అమరావతి పురవర్ణనముతో ఇతి వృత్తం ఆరంభించినారు. 12 పద్యాల నగర వర్ణనలో అమరావతిని పాతకులమీయ నిల్పుతారు, కవి అమరావతిని చూచినవో లేదోమనకు తెలియదు కాని ఇతని వర్ణనలనుబట్టి నాటి నాయక రాజుల రాజధానియగు మధురానగరం యొక్క రాజులసైనిక బలమైతేనేమి, దర్బారు మర్యాదలైతేనేమి, పౌర జీవితమైతేనేమి తెలిసికొనుటకు వీలు కల్గుచున్నది. వానికి సంబంధించిన కొన్ని పద్యాలిటునున హరింపక పోవుట న్యాయం కాదేమో?

"రాణకెలంగు నప్పురవరంబునసుండు జనుల్ నిజాశ్రిత త్రాణ దురాదురంధరులు దానయశః పరిశోభితాత్మకుల్" అన్నట్టి తురగంబులత్రళకేలని మోగింపించి, సామంతు ద్రిప్పుమరలు .....

అరదంబులవిప్పుచు రథమును

దలమీరి సారథుల్ నిలుప నిలుచు"

"అనటి పాత్రలు వృత్త విద్యానిరూఢుల్ బాణ శారద నాయకులరవ!" —లలిత కళలు అనాడు మిక్కిలి యభివృద్ధిలో నుండినట్లు వ్యోతక మౌతుంది. నాటి ప్రజలకళ పాకరుచులుకూడ ఇట్టిట్టున సందు చేసుకొన్నవి.

"కలిగిం చునొక కొమ్మకలమున్న పసమాన్న

బహుభూషణమ్మత మూన పానకములు"

మనకు కూడ రుచి చూపించినాడు. అందలి పురోద్యానాలు జగత్రయానంద కరములట! అట్టి యమ్మల్ల వైభవాలతో నొప్పు అమరావతి పట్టణాన దేవేంద్రుడు రాజ్యం యేలుతాడు. సుధర్మాసీతలో కొట్టుండి పాకశాసనుడు సభ జేసి నప్పుడు జనాంక్రిక్కిరిసి యున్నదట. అక్కడ హాజరైన వారిలో దేవతలున్నారు. దిక్పాలురున్నారు. నలిపురూరవాది చక్రవర్తులున్నారు. మునులు కూడ నున్నారు. అట్టి వేరోలగానికి యత్యుత్తరలేటులు నిస్తూగా మిమ్మటాలి విశ్వేసి దేవుడికి "అంజలులుచేసి వేలుపులంజలు" నిలుచున్న తీరును కవివర్యుడిట్లనుడుగా" కంఠాన్తరాను నిలిపిన కెదువలు" అని వర్ణించినాడు. ఓర్పాటలు తారగ యెయ్యాసంలో సభలో నలభద్ర రంభాద్యప్సరసలను వేరు వేరున వారి విలాసాలను నర్తించవానికి కవి తన కలాన్ని శృంగారంలో అద్దుకొన్నాడేమో యన్నట్లున్నవి యిట్టులేటుల పర్వన, వారి యందాలను బంటీలుకాక మరియేమౌతాడు సభాసదులు. ఆ వెంటనే దేవేంద్రుని చేత నొక ప్రశ్న వేయిస్తాడు సభలోని వారి సుద్దేశ్యిస్తూ" ఇటు వచ్చిన యత్పర గమ్యుడ్రాత్రిలో నేడుపరాంగి చక్కనిదిః దొస్తుతె విశ్వంమేటి? అందుకు సభలోని వారు తలకొక తీరుగా తమ మనసు వచ్చిన యుత్తర కాంతయే చక్కనిదని జవాబు చెప్పిరి. వచ్చిన సమాధానాలలో నొకరికి నచ్చినది మరియొకరికి నచ్చకపోవుటవలన ముప్పుగాని ముసులలో కోలాహలం, తగవాలు బయల్దేరినవి." జడలు వీడంగ వల్లరులాడ్డాపినమలు తారదండకమందలులో పారవైచి, గజిబిజిగ పోవసాగినారట ఆఖండలుని యెదుట! రసోత్కర్షకై సన్నివేశమునిట్లు తీర్చిదిద్దుటలో కవి నైపుణ్యం ప్రస్ఫుటమౌతుంది, ఇంద్రుడు వారి నందరినీ ఓదార్చుతాడు. నిజమైన అందగత్తె యెవ్వరా అను ప్రశ్నకు జవాబుమృష్టికర్తనే యడిగికనుగొందామని నాకేశుడు వారి నందరిని వెంట తీసికొని సత్యలోకానికి ప్రయాణమైతాడు. వారితో మవల్నికూడ సత్యలోకంచేర్చి విశ్రాంతి గైకొంటాడు కవి.

సత్యలోక వర్ణనములో ద్వితీయాశ్వాసము అరంభమగును. ఇంద్రాది దేవతలు మునులు, కవులగర్భుని సందర్శించిన మీదట కుశల ప్రశ్నలు వేర్పొనదగినవి. తత్పాత మహేంద్రుడు చతుర్ముఖుని గూర్చి ఇలా నీమును సృష్టి చేసిన యనేక విధ ప్రమదా జనంబులోనే మదీరాక్షి చక్కనిది" అంటూ ప్రశ్నిస్తాడు. వెంటనే ప్రశ్నలోని మర్మాన్ని పసిగట్టిన హిరణ్యగర్భుడు నముచిమోదనాదులు ఆశించినట్లు చెప్పగల్గుటలో గొప్ప తనం దేముంటుంది? "నా మనసునకు సరిపోయిన భామామణి గాన నీ ప్రసంగము లోనన్"— అని బ్రహ్మచెప్పినప్పుడు దేవగణమా, మునిగణమా అందరు ఆశ్చర్యంలో నిమగ్నులై పోదురు. త్రిలోక సుందరి అని చెప్పుటకు కావలసిన అవయవ నిర్మాణం ఈ యత్పర లేవలలో

(మిగతా రేవ పేజీలో)

నమశ్శివాయంగారి వేంకటనరసింహులు

దిద్దిన తీరు అతని కవితా వైభవానికి నిదుపుబట్టమై నిలిచినది. ఆయన మలచిన యితివృత్తంలోని చమత్కారములను పరిశీలించుటయే ఈ వ్యాసం యొక్క ఉద్దేశము.

కృష్ణప్ప తనకాలం నాటికే ప్రచురంలో నున్న అహల్యేతివృత్తమును పురాణాల వల్ల తెలిసికొని యుండును. అహల్య పురాణ ప్రసిద్ధమైన స్త్రీ రత్నము. ఆమె కథ వాల్మీకి రామాయణమున బాలకాండ యందును, ఉత్తర కాండ యందును ఆవృత్తమైనది.అయితే అహల్య పాపము నకు ప్రాయశ్చిత్తము చెప్పబడినది తొలి కథ. ఇంద్ర పాపపరిహారమును ఆదేశించునది మరి కథ.

మిథిలాపురమున కేగుచు పట్టణ సమీపాన పాడుపడియున్న ఆశ్రమాన్ని చూచి యడిగిన రామ లక్ష్మణుల ప్రశ్నకు సమాధానమగు కౌశికుని గౌతమాహల్యల వృత్తాంతమును విన్పించును. ఇయ్యది నాల కాండ యందలి కిరా కథన వద్దతి. ఇక ఉత్తర కాండ కథ యిట్లున్నది: ఇంద్రజత్తు చేత బంధీ కృతుడై నయింద్రుని విడిపించి, బ్రహ్మ గౌతమ శాపఫల మనుభవించి తీరక తప్పదని దీనుడై నిలిచిన యింద్రునికి శాపకంచేసి పోవాసి చేస్తాడు. ఇది మరి యొక వద్దతి.

బ్రహ్మాండ పురాణంలో కూడ గౌతమాహల్యల దాంపత్యజీవితం వర్ణింపబడినది అందు కథ యిట్లున్నది: బ్రహ్మ మోహిని రూపమునకు ప్రతిగా అహల్యను సృజిస్తాడు. పిమ్మట ఆమెను గౌతముని సవర్యంకు నియోగిస్తాడు.ఆమె రూపం ఇంద్రాది దేవతలను ఆకర్షించుతుంది. అందు చేత వారామెను భార్యగా పడయగోరుదురు. బ్రహ్మ వారికొక పందెము పెట్టును.అందు గెలిచిన వారెవ్వరికైనను సరే, అహల్య భార్య కాగలదు. ఆ పందెములో భూ ప్రదక్షిణ చేసి, ముందుగా వచ్చిన వారు ఆ యమ్మల మిన్నను పాణి గ్రహణ చేయవచ్చును. భూ ప్రదక్షిణ కోసం దేవేంద్రాదులు పరుగులు తీస్తారు. గౌతమునికి ప్రసవిస్తున్న గోవు కనిపించింది. దానిని చుట్టివస్తే, భూమిని చుట్టినట్లేనని శ్రుతి ప్రమాణాలున్నవి. వెంటనే అతడు గోప్రదక్షిణచేసి, అజుని సన్నిధిని చేరుకొనును. తాను చేసిన పనిని తెలుపుకొనగా నలినగర్భుడు సంతసించెను. అహల్య గౌతముని భార్యయై పోయింది. రొప్పుకొంటువచ్చిన ఇంద్రుడు నిరాశకలిగింది. కాని అహల్యపుది ప్రేమ తీరిందికాదు.

రంగనాథరామాయణంలో కథ యింకో విధంగా రూపుదిద్దుకొంది. ఆ కవిపాలజన ప్రచారంలో నున్న అప్రసిద్ధమైనవీ; పురాణమూలక కవిపూలు అహల్యేతివృత్తంలో సొంపుమీరచినాడు. ఇంద్రుడు కోడిపై కూడా యుట, మునిశాపంవల్ల అహల్య శిలయగుట, నాకేశుడు సూర్యాభిడగుట-అను అంశాలు రంగనాథ రామాయణంలో చోటు చేసుకొన్నవి. సమముఖం వేంకటకృష్ణప్పనాయుడు వాటిని ఆధారముగా గైకొని, అహల్యేతి వృత్త నిర్మాణం పాత పద్ధతిని నాగించినిచో తన రచనకు జనరంజకము లభించదను తలంపుతో కథను శృంగార రసాయనకాలముగా నొక కొత్త మాసకో కలిగించు "అహల్య సంక్రందనము" అనుకావ్యం సాహితీ ప్రియులచేతకంఠించుట ప్రశంసనీయము. అందెనెనె చూపిన కథా వస్తు త్కారములు ఇక్కడ వివరింపకపోవుట సమంజసము కాదు.

అహల్యా సంక్రందనంలోని ఇతివృత్తం ముద్దుగా మూడు ఆశ్వాసాలలో ముడి పెట్టబడినది, ప్రబంధ కవుల పోకడల ననుసరించి కవిగారు అష్టాదశ వర్ణనలలో నొకటియైన అమరావతి పురవర్ణనముతో ఇతి వృత్తం ఆరంభించినారు. 12 పద్యాల నగర వర్ణనలో అమరావతిని పాతకులమీయ నిల్పుతారు, కవి అమరావతిని చూచినవో లేదోమనకు తెలియదు కాని ఇతని వర్ణనలనుబట్టి నాటి నాయక రాజుల రాజధానియగు మధురానగరం యొక్క రాజులసైనిక బలమైతేనేమి, దర్బారు మర్యాదలైతేనేమి, పౌర జీవితమైతేనేమి తెలిసికొనుటకు వీలు కల్గుచున్నది. వానికి సంబంధించిన కొన్ని పద్యాలిటునున హరింపక పోవుట న్యాయం కాదేమో?

"రాణకెలంగు నప్పురవరంబునసుండు జనుల్ నిజాశ్రిత త్రాణ దురాదురంధరులు దానయశః పరిశోభితాత్మకుల్" అన్నట్టి తురగంబులత్రళకేలని మోగింపించి, సామంతు ద్రిప్పుమరలు .....

అరదంబులవిప్పుచు రథమును

దలమీరి సారథుల్ నిలుప నిలుచు"

"అనటి పాత్రలు వృత్త విద్యానిరూఢుల్ బాణ శారద నాయకులరవ!" —లలిత కళలు అనాడు మిక్కిలి యభివృద్ధిలో నుండినట్లు వ్యోతక మౌతుంది. నాటి ప్రజలకళ పాకరుచులుకూడ ఇట్టిట్టున సందు చేసుకొన్నవి.

"కలిగిం చునొక కొమ్మకలమున్న పసమాన్న

బహుభూషణమ్మత మూన పానకములు"

మనకు కూడ రుచి చూపించినాడు. అందలి పురోద్యానాలు జగత్రయానంద కరములట! అట్టి యమ్మల్ల వైభవాలతో నొప్పు అమరావతి పట్టణాన దేవేంద్రుడు రాజ్యం యేలుతాడు. సుధర్మాసీతలో

ఖమ్మంజిల్లా సాహితీ చైతన్యం

చిన్నతనంలో చిన్నదైనా, విశ్వంలో సర్వేసర్వత్ర మిన్నయైనది ఖమ్మం జిల్లా. వ్యావసాయికంగాను,పారిశ్రామికంగాను, వైజ్ఞానికంగాను యిది చైతన్య చక్రపుకేంద్రం ఆంధ్ర తెలంగాణల సంస్కృతి సమ్మేళనానికి నేతువుగా దీపిల్లుతోంది. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి ప్రజానీకాన్ని విముక్తం చేసిన మాడపాటి హనుమంతరావు వంటి కాకలు దీరిన రాజకీయ దురంధరులకిది పుట్టినిల్లు. నేటి ఆంధ్రాభ్యుదయానికి అహరహం శ్రమిస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వెంగళరావు గారికి రాజనీతి పాఠాలనందించిన విహార భూమి. సామాజిక చైతన్యాన్ని సందేశ దీపాలుగ ఇచ్చిన అనేక కవి పండిత ప్రకాండులకిది జన్మభూమిగా వర్ధిల్లి నాటి నుండి నేటి వరకు సాహితీ రంగంలోను నిత్యవర్ధిష్ణువై పరచుకున్న దీ సంధ్రాది మండల సౌభాగ్య మనడం అతిశయోక్తికాదు. 'కొండ యద్దమందు కొంచెమై దోపించు'రీతిగా ఈ జిల్లాలోని సాహితీ చైతన్యాన్ని నాటి నుండి నేటి వరకు స్థాలీపులాకంగా ఈచిన్నవ్యాసంలో ముచ్చటించుకుందాం.

తెలుగు సాహిత్యాన్ని వెలయింపజేసిన ప్రాచీన కవులలో వరాహ పురాణ కర్త హరిభట్టు తానీ పట్టణ వాస్తవ్యుడనని పీఠికలో కంఠోక్తిగ వక్కాణించాడు. ప్రాచీన కవుల దేశ కాలాలనేకం వివాదాస్పదం కనక అంతకన్న యీ పట్టణానికి అత్యాశతో దత్తం చేయదగ్గ కవుల ఉనికి ప్రాచీన కావ్యాలలో గోచరించదు. నేలకొండపల్లి వాస్తవ్యుడై తన జన్మ రామనామస్మరణలో పరితార్థం చేసుకున్న గోవన్న ఈ జిల్లాలో ద్వితీయుడయిన కవిగా సంభావించుకోవచ్చును. ఈ నాటి భద్రాచల పుణ్యక్షేత్రం యావద్భారత దేశ ప్రసిద్ధమై దీపిస్తున్నదంటే రామదాసు కమనీయ హృదయారామం నుండి వెల్వడిన కవితా కుసుమాల సౌరభం ప్రధాన కారణమని చెప్పకతప్పదు.

నైజాం నిరంకుశపాలనా దినాలలో, ఆంధ్రోద్యమ సరంభాలలో తమ గళం విప్పి సంస్కృతీ పునరుజ్జీవన కవిత లల్లినకవిపుంగవులు జిల్లాలో అసంఖ్యాకం, వారిలో మున్నెన్నదగిన మహాకవులు కళాప్రపూర్ణదాశరథికృష్ణమాచార్యులుమరికొద్ది రోజుల్లో యేబది వసంతాలు తమ జీవితంలో నింపుకోబోతున్న కవితా పయోనిధి దాశరథి అభినవ ఖమ్మల పట్టణం కావడం యీ ప్రాంతపు రస హృదయులకు పీయూషం.వసంతకాలపు కోయిలమై తమ కవితా వాణిని దశదిశల ప్రతిధ్వనింపజేసిన ఈ మహా కవిని గూర్చి నాదోటి అల్పమతి ఎక్కువ వ్రాయడం "జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల" యన్నట్లుంటుంది.

తన వృత్తి పోతనవృత్తిగా, హాలాన్ని కలాన్ని గూడి చేబట్టి నాటి నుండి నేటి వరకు కవితా వ్యవసాయ రంగంలో ముప్పయి ఎండలు ఎండిస్తున్న మరొక మహాకవి శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు గారు. ఈ అనలతల్ల సందాత అభ్యుదయ కవితా విపంచిగా అస్వాదుల హృదయాలలో నిలచి వుండటమే గాకుండ. ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు పూర్వ రంగాలుగా యేర్పరచబడిన వరంగల్లు ప్రాంతీయ సభలలో సత్కార సన్మానాలు పొందడం ఈయన బహుకానీన, బహుముఖీన సారస్వత సేవలకు ఆంధ్ర ప్రజలందించిన అందిమైన నివాళి.

మధుర మనోహరమైన ఉర్దూ భాషలో మతి చతురస్రమైన కవితల సృజించి ముప్పొద్దు ఎండలు కాసిన మరొక మహాకవి శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు గారు. ఈ అనలతల్ల సందాత అభ్యుదయ కవితా విపంచిగా అస్వాదుల హృదయాలలో నిలచి వుండటమే గాకుండ. ఇటీవల జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలకు పూర్వ రంగాలుగా యేర్పరచబడిన వరంగల్లు ప్రాంతీయ సభలలో సత్కార సన్మానాలు పొందడం ఈయన బహుకానీన, బహుముఖీన సారస్వత సేవలకు ఆంధ్ర ప్రజలందించిన అందిమైన నివాళి.

మధుర మనోహరమైన ఉర్దూ భాషలో మతి చతురస్రమైన కవితల సృజించి

"సంచంద్ర"

ఖమ్మం జిల్లా తెలంగాణ భూమిని రమ్య హర్మ్యగాణంగా తీర్చిదిద్దుతున్న మహాకవులు శ్రీ హీరాలాల్ మోరియా (మాజీ శాసన సభ్యుడు) శ్రీ సికిందర్ మోహినిన్ వంటి వారికి కర్మ భూమి యిది. సంప్రదాయ రీతిని, కవితాసీతిని తనలో జీర్ణం చేసుకొని నవ్యసాధియ దివ్యకావ్యాల వెలయించి ఇటీవలనే పరమ పదించిన మలొక మహాకవి శ్రీ బెల్లంకొండ చంద్రమౌళీశ్వరశాస్త్రిగారు పరమశివుని సమాధిగరగాన్ని తనలో నుంచుకొని కవితా రసామృతాన్నివంచిపెట్టి రాజ,శేఖరుని విమర్శకోక్తి.

"గుణ దో

ఈవారం గ్రహబలం

2-11-75 నుండి 8-11-75 వరకు

ప్రొఫెసర్ మూర్తి. ఎం. ఎ. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ. 1-9-1118/20 దయానందనగర్. విద్యానగర్. హైదరాబాద్.44.

కేతువు మేషంలో.
కుజుడు మిథునంలో,
శని కర్కాటకంలో,
శి వరికు శుక్రుడు సింహంలో,
శి నుండి శుక్రుడు కన్యలో,
రవి, బుధరాహువు తులలో,
గురుడు మీనంలో
చంద్రుడు తుల, వృశ్చికం, ధనస్సుల్లో

మేషం

(అశ్వని. భరణి. కృత్తిక 1; ఏప్రిల్15 మే 14 మధ్య జన్మించినవారికి):-

ఈ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని అయినా విజయవంతం కాగల్గుతాయని చెప్పవచ్చు. అయితే మీరు మీ ఆశయసిద్ధికై నిష్ప్రయాసంగా కృషి చేయవలసి యుంటుంది. కొన్ని సందర్భాలలో మీ శ్రమకుమందలి వ్యక్తులతోనూ. ఉన్నతాధికారులతోనూ తగాదాలు రాకుండా తగు ముందుజాగ్రత్తతో వ్యవహరించడం అవసరం. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది కాని ఖర్చులు చాలా హెచ్చుగా ఉండడం వల్ల మీరేమి మిగుల్చుకొనలేకపోతారు. మీ వృత్తి వ్యాపారాల్లో కాస్త్రాలికంగా కొన్ని సమస్యలు ఏర్పడినా మీరు వాటిని సకాలంలోనే పరిష్కరించి వేయగల్గుతారు. ఉద్యోగాలలో ఉన్నవారు కష్టపడి పనిచేయడం ద్వారా పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం.

వృషభం

(కృత్తిక 2.3.4. రోహిణి. మృగశిర1.2 మే 15-జూన్ 14 మధ్య పుట్టినవారికి):-

ఈ వారం ఎంతో హాయిగానే గడచిపోతుందని చెప్పవచ్చు. అన్నివిధాలా మీ మనస్సునకు సంతోషాన్నిచ్చేసంఘటనలు ఎదురౌతాయని చెప్పడంలో సందేహం లేదు. ఈ వారమంతా మీచేతికి ఆదికమొత్తాలలో డబ్బు అందుతూనే ఉంటుంది. పందులకు వివాదాలకై మీరు విశేషంగా డబ్బు ఖర్చు యగల్గుతారుచే. అయినప్పటికీ మీరు ఇంకా తగినంత హెచ్చు మొత్తాన్నే మీవద్ద నిలువ ఉంచుకొనడానికి వీలుకలుగుతుంది. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్య క్రమాన్ని విజయవంతం కాగల్గుతాయని చెప్పడంలో సందేహంలేదు. ఈ విషయంలో ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహాయ సహకారాలు మీకు తప్పక లభిస్తాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు తప్పక విజయవంతం కాగలవు వృత్తి వ్యాపారాలు త్వరితగతిన అభివృద్ధిని సాధిస్తాయి.

మిథునం

(మృగశిర 3. 4. ఆర్ద్ర. పునర్వసు 1.2.3 జూన్ 15- జూలై 14మధ్య పుట్టినవారికి):-

మీ ఆర్థికస్థితి ఈవారంలో మెరుగుగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీరీవారాంతానికి తగినంత హెచ్చు మొత్తాన్నే నిలువచేసుకొనగల్గుతారని చెప్పవచ్చు. వృత్తి వ్యాపారాలలో ఏవో సమస్యలు ఎదురౌతూనే ఉన్నా మీరు వాటిని సకాలంలోనే పరిష్కరించి వేయగల్గుతారు. ఉద్యోగాలలో అభివృద్ధికై ప్రయత్నించడానికిది అనుకూలమైన సమయం కాదు. ప్రయాణాలు కొంత క్రమబద్ధంగా ఉన్నా ఏకోరీతిగా మీకు సత్ఫలితాలనే సాధించి పెట్టగల్గుతాయని చెప్పవచ్చు. మీకుసంతరించినే అని విషయాలలోనూ మీ మిత్రుల సహాయ సహకారాలు లభిస్తూనే ఉంటాయి ఆరోగ్యం విషయంలో మాత్రం తగు శ్రద్ధ వహించడం అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి ఆశ్లేష జూలై15 ఆగస్టు 14 మధ్య పుట్టినవారికి)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని శుక్ర శని వారాలలో నిర్వహించడ ప్రయత్నించడం మంచిది. మిగిలా దినాలు మీ కంతగా అనుకూలించకపోవచ్చు. ఈ వారమంతా మీకు మీరు తలపెట్టుకున్న కార్యక్రమాల విజయానికై నిష్ప్రయాసంగా కృషి చేయవలసి యుండడం వల్ల మీ ఆరోగ్యంలో లోపం కలిగే సూచనలున్నాయి. మీ ఆర్థిక స్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. మీ చేతిలో ఉన్న డబ్బుమీ ముఖ్యఅవసరాలకు మాత్రమే సరిపోయేదిగా ఉంటుంది. ఎంత పొదుపునుపాటించినా మీరీవారంలో ఏమాత్రమూ నిలువచేసుకొనలేని పరిస్థితి ఏర్పడవచ్చు. రాజకీయ నాయకులు లేదా ప్రభుత్వోద్యోగులనుండి హానికలుగకుండాతగు జాగ్రత్తలు తీసుకొనవలసి యుంటుంది.

సింహం

(మఘ. పుబ్బ. ఉత్తర ఆగస్టు 15-సెప్టెంబర్ 14 మధ్యపుట్టినవారికి)

సోమ, మంగళ వారాలలో మీరు తలపెట్టుకున్న కార్యక్రమాలు మాత్రమేమీకు ఏకాంతయిన విజయాన్ని చేకూర్చగల్గుతాయి. మిగతాదినాలలో మీరు ఏవిషయంలోనూ ప్రత్యేకమైన ఆశలు పెట్టుకొని ప్రయోజనంఉండదు. మీచేతికి తప్పక అందుతుందని మీరు ఎదురుచూచినడబ్బు సకాలంలో అందకపోవడంవల్ల మీరు కొంత ఇబ్బందిని ఎదుర్కొనవలసి యుంటుంది. ఉద్యోగాలలోఉన్న వారు మాత్రం తమవాక్‌చాతుర్యంతో పై అధికారుల మెప్పును పొందగల్గుతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన మార్పులుచేసే సూచనలున్నాయి. ప్రయాణాలు క్రమబద్ధంగా ఉన్నా ఏకాంతయిన సత్ఫలితాలను సాధించి పెట్టగల్గుతాయనే ఆశింపవచ్చు.

కన్య

(ఉత్తర 2.3.4 హస్త. చిత్త.1.2 సెప్టెంబరు 15 అక్టోబరు 14మధ్యపుట్టినవారికి)

ఉద్యోగాలలో అభివృద్ధికై చేస్తున్న ప్రయత్నాలు బుధ గురువారాలలో అధిక ఫలితాల నీయగల వీలున్నది. అయితే మీరు ఏ విషయంలోనూ తొందరపాటును ప్రదర్శించరాదు. నిగ్రహాన్ని కోల్పోరాదు. మీ ఆర్థికస్థితి సర్వ సాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఖర్చులుహెచ్చుగాఉన్నా అంతకు మించిన ఆదాయం ఏదోరీతిగా మీకు లభిస్తూఉండడంవల్లమీరేమీ ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదు. సాహిత్య కళారంగాలలో మీ ప్రతిభకు రాణింపు లభిస్తుంది. విందులలో వినోదాలలో పాల్గొంటారు. మీ కుటుంబ వాతావరణం బంధు మిత్రులరాకవల్ల ఎంతో ఆనందకరంగా ఉంటుందని చెప్పవచ్చు. ప్రయాణాలు లాభదయకంగానే ఉంటాయి.

తుల

(చిత్త 3,4 స్వాతి. విశాఖ 1.2.3 అక్టోబరు 15 నవంబరు 14మధ్యపుట్టినవారికి)

ఈ వారం పరిస్థితులు గడచిన వారం కంటే ఏ కొంతయినా మెరుగుగానేఉంటాయని చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి ఏదోరీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులుబాలాహెచ్చుగా ఉండడంవల్ల మీరేమాత్రమూ నిలువచేసుకొనే వీలుండదు. మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు కొన్ని మాత్రం విజయవంతం అవుతాయి, కాని మీ అంచనాలకు విరుద్ధమైన రీతిలో మీకు విజయం లభిస్తుంది. దానివల్ల మీరే ఆశ్చర్యపడకతప్పదు. ఉద్యోగాలలో ఉన్నవారు కష్టించి పనిచేసి తమపై అధికారుల మెప్పును పొందగల్గుతారు. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. శుక్ర శని వారాలలో ఏవైనా శుభవార్తలందవచ్చు.

వృశ్చికం

(విశాఖ 4. అనూరాధ జ్యేష్ఠ నవంబరు15 డిసెంబరు 4 మధ్యపుట్టిన వారికి)

బుధ గురువారాలలో మీచేతికి కొంత డబ్బు అందుతుంది. కాని ఖర్చులు మీ ఆదాయానికి మించి ఉంటాయి. అందువల్ల మీరేమి మిగుల్చుకొనే అవకాశముండదు. ఆంతేకాక విపరీతమైన ఖర్చులుఎదురుకొనక తంతానే చేతిలో ఉన్నడబ్బుప్రమాదకరతాతు జారవిడుచుకోవడంవాని జరిగే సూచనలున్నాయి. అందువల్ల మీరేవిషయంలో తగు జాగ్రత్తతో వ్యవహరించడం అవసరం ఉద్యోగాలలోఉన్నవారు పైఅధికారుల నుండి మాటలాకుండా తగు జాగ్రత్తలో మెలగడం అవసరం వృత్తి వ్యాపారాలలో ఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. వాటిని పరిష్కరించడంలో మీ సమయంబాలానే ఖర్చవుతుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

ధనస్సు

(మూల. పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 డిసెంబర్ 15నవంబరు13 మధ్యపుట్టినవారికి)

పరిస్థితులు గతవారంకన్న మెరుగుగానే ఉంటాయని చెప్పవచ్చు అయినప్పటికీ మీ రేవిషయంలోనూ తొందరపాటుతో వ్యవహరించడం పనికిరాదు. మీరు మంచి చేద్దామని ప్రయత్నిస్తే వాటికి సత్ఫలితాలు బదులు దుష్ఫలితాలే ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ వారమంతా ఏదోరీతిగా మీ చేతికి డబ్బు అందుతూనే ఉంటుంది. కాని ఖర్చులుచాలా హెచ్చుగా ఉండడంవల్ల మీరు ఆశించినంత మొత్తాన్ని నిలువచేసుకొనే వీలుండదు. పైపెచ్చు ఎంతగా మీరు ప్రయత్నించినా అదుపు చేయలేని ఖర్చులు ఎదురౌతాయి. కొన్ని సందర్భాలలో మీరు ఇతరులపై చికాకు పడి కోపగింపకొనడం జరగవచ్చు. మీరీ వారంలో తలపెట్టుకున్న కొన్ని కార్యక్రమాలు మాత్రం విజయవంతం కాగలవీలున్నది.

మకరం

(ఉత్తరాషాఢ.2.3.4శ్రవణం. ధనిష్ఠ1.2 జనవరి14 ఫిబ్రవరి14 మధ్యపుట్టినవారికి)

ఈవారం మీరు హాయిగానే గడిపివేయగల్గుతారని చెప్పవచ్చు మీ పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలు మీ మనస్సుకు ఆనందాన్నిచేకూడుస్తాయి. ప్రయాణాలు సుఖదాయకంగానూ. ప్రయోజనకరంగా కూడా ఉంటాయి. ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు కలసివస్తాయి. ఇంతకాలమూ నిరుద్యోగులుగా ఉన్నవారు ఏదో ఒక వృత్తిలోనో ఉద్యోగంలోనో స్థిరపడే అవకాశం ఉంది. రాజకీయ నాయకులు సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. మీ ఆర్థిక పరిస్థితి ఈవారంలోమీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగా ఉన్నా మీ నిలువలు కూడా ఏ కొంతయినా వృద్ధి చెందుతాయి.

కుంభం

(ధనిష్ఠ 3. 4. శతభిషం. పూర్వాభాద్ర 1. 2. 3 ఫిబ్రవరి 15 మార్చి 14 మధ్యపుట్టిన వారికి):-

ఉద్యోగాలలో అభివృద్ధికై మీరు చేస్తున్న ప్రయత్నాలు ఒక నెలరోజులలోగా కలసివచ్చే అవకాశాలున్నాయి. వృత్తి వ్యాపారాలలో కూడా అభివృద్ధికరమైన మార్పులకు అవకాశం ఉంది అయితే మీరు ఆశించిన సత్ఫలితాలు వెంటనే లభించలేదని మీరు ఆందోళన చెంది ప్రయోజనంలేదు. మీ ఆర్థిక పరిస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఖర్చులు హెచ్చుగానే ఉన్నా అంతకు మించిన ఆదాయం ఉండడంవల్ల మీరేమి చింతించాల్సినపని ఉండదు. రాజకీయ నాయకులు క్రమక్రమంగా సమాజంలో తమ పలుకుబడిని పెంచుకొనగల్గుతారు. కోర్టు వ్యవహారాలలో రాజీపడ్డతిని అనుసరించడమే ఉచితం.

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర,రేవతి మార్చి 15-ఏప్రిల్ 14 మధ్యపుట్టినవారికి)

శుక్రశనివారాలు మాత్రమేమీకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటుచేయగల్గుతాయి. మిగిలా దినాలు మీకంతగా అనుకూలపరిణామాలేమీలేకపోవచ్చు అందువల్ల మీరు ప్రస్తుతం ఏ విషయంలోనూ పెద్దగా ఆశలుపెట్టుకొని ప్రయోజనంలేదు. ఉద్యోగాలలో ఉన్నవారుతమపైఅధికారుల వల్లమాటరాకుండా జాగ్రత్తపడాల్సి ఉంటుంది. వృత్తివ్యాపారాలలోఏవోసమస్యలు ఎదురౌతూనే ఉంటాయి. వాటిపరిష్కార మార్గాలను కనుగొనడంలోనే మీసమయం చాలావరకు ఖర్చయిపోతుంది. మీ ఆర్థిక పరిస్థితి ఈ వారం మీకు సామాన్యమైన తృప్తినిమాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు చాలాహెచ్చుగా ఉంటాయి. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం.

40 సం॥ అనుభవం
పరిశుభ్రము బుద్ధులు బేజరులు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
నమస్కారములతో
రజిస్టర్డు
అండ్ కో
గాంధీనూడుల్స్ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ హౌస్, హైద్రాబాద్-12.
ఆఫీసుఫోన్: 42870, ఇంటిఫోన్: 38944

మీకు డాక్టరు కావాలని ఉందా?

తెలుగు భాషలో పోస్టు ద్వారా హోమియో వైద్య విద్య నేర్పి ఎం.డి.హెచ్. ఇవ్వబడును. పూర్తి వివరాలకు సెక్రటరీ, హనిమాన్ హోమియో ఇనిస్టిట్యూట్, 2-1-567/1/1, న్యూ నల్లకుంట, హైదరాబాదు - 500044ను, సంప్రదించండి.

భూగర్భ జల పరిశోధకులు

పాతాళగంగకల ప్రదేశములను కనిపెట్టి వాటిలోతు, వ్యవసాయమునకు సరిపడు జలధారము చెప్పగలరు. కొత్త బావులు. గొట్టపు బావులు త్రవ్వుటకు ముందుగా వీరిని సంప్రదింపండి.

ఎస్. పి. ప్రేమచంద్రరావు,
(బి. ఎస్. సి)
వాటర్ డివైనర్, లిబర్టీరోడ్డు,
(ఇండియన్ బ్యాంకు ఎదురుగా)
3-6-476, హిమాయత్‌నగర్,
హైదరాబాదు-500029
ఫోన్: నెం. 61322
R-6847)

వాసంతి-ఎర్రచీర

—దేవరాజు దామోదర్‌రావు

వాసంతి అప్పుడే క్లాసులోకి అడుగు పెట్టింది. అందరి కళ్ళు ఒక్కసారిగా అటువైపు తిరిగాయి. యింత మందిని ఒక్కసారిగా ఆకర్షించు కొనుటకు కారణం లేక పోలేదు. ఆరోజు వాసంతి ఎర్రచీర కట్టుకొని వచ్చింది. ఎర్రచీర కట్టుకొని వచ్చినంత మాత్రాన వున్న ప్రత్యేకతేమిటిని సామాన్యంగా వాసంతిని. ఆమె ఎర్రచీరను ఎరగని వాళ్ళకు తరుచుండి. అది సహజం. అందుకని వాసంతిని గురించి మరచ్చటించు కునేప్పుడు ఆమె ఎర్రచీరను గురించి తెలుసుకోవటం ఎంతయినా అవసరం.

వాసంతి అప్పుడప్పుడూ ఎర్రచీర కట్టుకొని వస్తుంది. ఆ చీర కట్టుకున్నప్పుడల్లా ఆమెకు ఏదో ఒక విపరీతం జరుగుతూనే వుంది.

మొదటిసారి ఎర్రచీర కట్టుకుంది.నాకు దాకా జ్ఞాపకం. మే మందిరం బహోబరి కర్ఫలోకి వచ్చాం. ఎర్రచీర కట్టుకున్న వాసంతి క్లాసులోకి అడుగుపెట్టింది. అందరి కళ్ళు ఒక్కసారిగా అటువైపు తిరిగాయి. రెడ్డి కిసుక్కున నవ్వాడు "మన డివార్టుమెంట్ ఏం ప్రమాదం వాటిల్లునో కదా భగవాన్ నీవే దిక్కు అని ఒక్కసారి భగవంతుణ్ణి ప్రార్థించాడు" మూర్తి 'డేంజర్ సిగ్నల్ జాగ్రత్తపోతో' అని ప్రకటించాడు రావు ఈ మాటలు తనకు పిరిపిస్తున్నాయన్నట్టు ఒక్కసారివెనక్కి నవ్వుతూ చూసింది వాసంతి.

తనకు తెలుసు ఈ ఎర్రచీర కట్టుకున్నప్పుడల్లా తను పడేవాడ్డు. కాని ఏం చేస్తుంది తన యిష్టాన్ని చంపుకోలేక పోతుంది. తనకు ఈ రంగంటే ఎంతో యిష్టం. తను హైదరాబాద్‌లో వున్నప్పుడు తనకు రోజు స్నేహితులు ఎంతో మెచ్చుకునేవారు. తను ఎంతో అందంగా వుంటానని ఈ చీరలో. బ్యూటీక్వీన్ అనిపిలిచేవారు గూడా. అప్పుడు యీ చీర కట్టుకున్నప్పుడల్లా తనకు అన్నీ శుభాలే గాని అశుభాలు ఎరగదు. అయితే ఎప్పుడయితే కాలేజీలో అడుగు పెట్టిందో అది మొదలుగా తనకు ఈ ఎర్రచీర అచ్చిరావటం లేదు. అయినా ఏం చేస్తుంది. రానురాను ఈ అలవాటును మానుకోవాలి అని అనుకుంటుంది.

వాసంతి యీ విధంగా తలపోస్తూంటె లెక్చరరు క్లాసులోకి రావటం జరిగింది. వాసంతి జాగ్రత్తగా లేచి కూర్చుంది. ఈ విధంగా ఆరోజు కాలేజీలో ఎక్కువగా తిరుగక చేసే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తూ గడిపింది. సాయంత్రం నాలుగు గంటలకు ఏ విశేషాలు లేకుండగా నే కాలేజీ వదిలారు.

నిజానికి ఈ రోజు వాసంతికి ఎర్రచీర కట్టుకోవాలని ఇష్టమేలేదు. వాళ్ళ అమ్మే బలవంతాన కట్టించి పెంపరాలే యింటికి రమ్మంది. అందుకని ఛ్వరగా యిల్లు చేరే సరికంతో గబగబా మెట్లు దిగుతూ యిల్లుకింద నడకుండ సందాళించుకుని. బస్టాపుకు వెళ్ళి కావలసిన బస్సు రాగానే అందులో ఎక్కి యింటికి వెళ్ళింది. నా యిల్లుకూడ అదే ఇంటి దిగ్గరే కాబట్టి యిద్దరం ఒకే టైపులో దిగాము. ఆమెయిల్లు దాటుతుంటె వాళ్ళింట్లో చాలామంది బంధువులు కనుపించారు. క్షేమంగా యిల్లు చేరిందిగదా యని మనుషులోనే అనుకొని నా యింటి వైపు వెళ్ళాను. వాళ్ళన్న వాసంతిని యింటి వెనుకనుంచి రౌకుకొని వెళ్ళింది.

కొన్ని రోజుల తరువాత వాసంతి ఎర్రచీర కట్టుకుని కాలేజికి వచ్చింది. పరామ సమయంలో మా కంటరికి తన పెళ్ళి కార్డులు యిచ్చింది. ఎలాగు చేయు కొన్ని రోజులలో పెళ్లిపోతాం కాబట్టి అందరం పెళ్ళికెళ్ళేందుకు సిద్ధంయిపోదామన్నాము. తీరా పెళ్ళికి వెళ్ళిన తరువాత చూసే ఆ పెళ్ళి కొడుకు నాకు మేనరికపు బంధువు అందుకని పెళ్ళి అయిన తరువాత మా అమ్మగారు వాళ్ళ పరామర్శలను ఒకిరోజు భోజనానికి పిలిచారు. మాటల సందర్భంలో నేను 'వాసంతి-ఎర్రచీర' గురించి నవ్వుతూ చెప్పాను. దానికి పెళ్ళికొడుకు నవ్వుతూ యింపరా ప్రియుడు. తీరా అసలు సంగతేమంటె. ఆ ఎర్రచీర కట్టుకున్న వాసంతిని. ఆరోజు గుమ్మంలో చూసే పెళ్ళికి వెంటనే ఒప్పేసుకున్నాడని తెలిపాడు.

నా మాటలప్పీ కొట్టేసి. అన్నీ కాక తాయమని చెప్పినా. ప్రమాదాలో,ప్రమోదాలో వాసంతికి ఎర్రచీరకు గల అవినాభావ సంబంధాన్ని మాత్రం కొట్టి వేయలేక పోతున్నాను. మరి మీరేమంటారు?

(సమాప్తమ్)

సింఫోనీలో ప్రయోగాలు

ఫ్రాన్స్ జర్మనీల కృత్రిమ ఉపగ్రహం సింఫోనీ సహాయంతో భారత దేశంలో టెలి కమ్యూనికేషన్ రంగంలో నిర్వహించబడే కొన్ని ఆసక్తికరమైన ప్రయోగాలను గురించి ఈ మధ్య న్యూఢిల్లీలో వెలువడిన ఒక ప్రకటన తెలియజేసింది. 1977లో ప్రారంభమయ్యే ఈప్రయోగం రెండు సంవత్సరాలపాటు నిర్వహించబడుతుంది. భారత అంతరిక్ష వ్యవహారాల పరిశోధన వ్యవస్థ, అంతరిక్షపాలనాశాఖ సంయుక్తంగా ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తాయి.

సింఫోనీలాంటి రెండు కృత్రిమ ఉపగ్రహాలు ప్రయోగించబడతాయి. ఇవి భూమధ్యరేఖపై 36,000 కి మీ. ఎత్తున ప్రదక్షిణాలు చేస్తాయి. వీటిని అమెరికా వారు ప్రయోగించారు.

తక్కువ ఖర్చులో నిర్మించడానికి వీలుకల చిన్నతరహా, మధ్యతరహా భూకేంద్రాలను ఉపయోగించుకొనే అవకాశాలను కలుగజేయడం సింఫోనీ ప్రత్యేకత.

భారతదేశంలోని గ్రామాలలో నైట్ కార్యక్రమానికి సంబంధించి ఉపయోగించబడుతున్న అంటెన్నాలలాంటి చిన్నఅంటెన్నాలకు సింఫోనీ నేరుగా ప్రసారం చేయలేదు. టెలికమ్యూనికేషన్లు, టెలివిజన్‌లకు సంబంధించి నూతన పద్ధతులను కనుగొనటం సింఫోనీ లక్ష్యం. పరీక్షలలో 40కి పైగా ప్రయోగాలు నిర్వహించబడతాయి. ఒక సంవత్సరంపాటు వివిధభాగాల పనిని సమీక్షించిన తరువాత ప్రయోగాలను నిర్వహిస్తారు. ఆ తరువాత భారతదేశంలో ప్రయోగాలు ప్రారంభం అవుతాయి.

భవిష్యత్తులో కమ్యూనికేషన్ల పెరుగుదలకు ఈప్రయోగాలు అనుకూలమైనవీ, ముఖ్యమైనవీకూడా. కంఠస్వరం ఉత్పత్తి చేసే విద్యుత్ సంకేతాల నన్నింటినీ ప్రసారము చేయవలసిన అవసరంలేదని కనుగొనబడింది. మచ్చుకు కొన్నివేల సంకేతాలను ప్రసారం చేసినట్లయితే అవతలివైపు ఆ కంఠస్వరం వినవచ్చు. ఈ విధంగా ఇంకా ఎక్కువగా సంభాషణలను ప్రసారం చేయవచ్చు.

ఈపద్ధతిని కృత్రిమ ఉపగ్రహంద్వారా ప్రయత్నిస్తారు. ఇప్పుడు ఒక నూతనపద్ధతిని రూపొందించేందుకుకూడా దీనిని ఉపయోగిస్తారు. ఇప్పుడు సభిన్న ప్రీక్వెన్సీలకు విభిన్న చానలీలు ఉన్నాయి. చేయబోయే ప్రయోగంలో విభిన్న సంభాషణల లోని భాగాలకు నిర్ణీత కాలాన్ని కేటాయిస్తారు. ఇది సెకనులో $\frac{1}{1000000}$ వంతు ఉండవచ్చు. "ఏ" మాటలలోని ఒక భాగం తరువాత "బి" మాటలలోని ఒక భాగం వస్తుంది. వీటి సంకేతాలను అత్యంత త్వరితంగా ప్రసారం చేస్తారు. నిర్దిష్ట కేంద్రాలు తమకు కేటాయించబడిన సంకేత భాగాలను మాత్రమే గ్రహించి వాటిని పూర్తి సంకేతాలుగా మార్చుకొని కంఠధ్వనిగా మారుస్తాయి. ఇదంతా నమ్మలేని విషయంగా కనిపిస్తుంది. కానీ ఇది పనిచేస్తుందని నిపుణులు గట్టిగా చెబుతున్నారు. ఇంతేకాదు. ఇంతకన్నా కూడా ఆధునాతనమైన పద్ధతిని రూపొందించేందుకు వారు కృషిచేస్తున్నారు. మామూలుగా మాట్లాడేటప్పుడు మాటకూ మాటకూ మధ్య కొంత జాగా ఉంటుంది. ఈ జాగా సమయంలో మరొకరి మాటలను ప్రసారం చేసే విషయమై వారు కృషిచేస్తున్నారు.

ప్రస్తుతం ఏదేని రెండుకేంద్రాల మధ్య ప్రీక్వెన్సీలు ముందుగానే నిర్ణయింపబడి ఉన్నాయి. వీటిని ఉపయోగించినప్పుడు ఇవి జాగా పడిఉంటాయి. చేయనున్న ప్రయోగంలో ప్రీక్వెన్సీలు ముందుగానే నిర్ణయింపబడి ఉండవు. అవసరమైనప్పుడు జాగాగాఉన్న ప్రీక్వెన్సీని కేటాయిస్తారు. ప్రసార వాహనాన్ని నెరపటం ఈప్రయోగాల ప్రాథమిక ఉద్దేశం.

అననుకూల వాతావరణ పరిస్థితులలో సంకేతాల ప్రసారం. వివిధ శబ్ద ఛానెల్‌లలోకూడిన టెలివిజన్. సంచార సమాచార వాహనాలనుంచి టెలివిజన్‌కుచిత్రాలు పంపటం, చిత్రంతోపాటు అదనపు వివరాలను ప్రసారం చేయటం వీటన్నింటికీ సంబంధించి అని ప్రయోగాలు నిర్వహించబడతాయి. ఫ్రాన్స్, విడేశాలలోని కేంద్రాల మధ్య టెలికమ్యూనికేషన్ సంబంధాలను ఏర్పరచటంకూడా సూచింపబడింది.

సింఫోనీ ప్రస్తుతం ఉన్న స్థానంనుంచి కనిపించే భూభాగంనుంచి సంకేతాలను అందుకొని రెండు మండలాలకు, అంటే ఐరోపా. ఆఫ్రికాలకు, ఉత్తర దక్షిణ అమెరికాలకు వాటిని ప్రసారం చేస్తుంది.

భారతదేశానికి ఉపయుక్తంగా ఉండేందుకై సింఫోనీ స్థానాన్ని మార్చవలసి ఉంటుంది. భూమధ్యరేఖకు తూర్పుదిశగా దీనిని మారుస్తారు. భారత దేశంలోని మారు భూకేంద్రాలు దీనితోపాటు పని చేస్తాయి. ప్రస్తుతం ఢిల్లీ, అహమదాబాదులలో ఉన్న భూకేంద్రాలకు అదనంగా మద్రాసులో మూడవభూకేంద్రం నెలకొల్పబడుతుంది. కృత్రిమ ఉపగ్రహం ఈ మూడుకేంద్రాలను కలుపుతుంది. ఇంకా ఎక్కువ సంఖ్యలో సంభాషణలను ప్రసారమయేటట్లు వీలుకల్పించే నూతనపద్ధతులను పరీక్షించేందుకు ప్రయోగాలు జరుగుతాయి. సిగారమధ్య టెలికమ్యూనికేషన్లకు సంబంధించి వర్షా సమయంలో ఏర్పడే సమస్యలను పరిష్కరించే నూతన పద్ధతులను రూపొందించటంలో ఈప్రయోగాలు తోడ్పడుతాయి. వర్షా సమయంలో అన్ని నగరాలమధ్య వర్షా ఒకేవిధంగాఉండదని కనుగొనబడింది. అయితే కృత్రిమ ఉపగ్రహం సహాయంతో ఈ సమస్యను పరిష్కరించవచ్చును. జాగా ఉన్న సర్క్యూట్లను అవసరమైనమార్గాలకు కేటాయిస్తారు. ఈవిధంగా అతితక్కువ నవసాధ సంపత్తితో అత్యధికప్రయోజనాన్ని పొందవచ్చు.

ఒక కేంద్రంనుంచి శబ్ద ప్రసారాలను దేశంలోని అన్ని ప్రాంతాలకూ కృత్రిమ ఉపగ్రహం సహాయంతో ప్రసారంచేసే విషయంలోకూడా ప్రయోగాలు నిర్వహిస్తారు.

మోహన్ సుందర రాజన్

విటమిన్ల పాత్రపై తిరుపతిలో పరిశోధనలు

శరీరంలో జీవకణాలవృద్ధికీపునరుత్పత్తికి విటమిన్లు కీలకమైనట్టివి. మాంస గ్రంథులనుంచి జీవకణాలలో జరిగే రసాయనిక ప్రక్రియ (మెటాబోలిజమ్)లకు విటమిన్లు తోడ్పడుతున్నాయని రుజువైంది. కనుక మాంస గ్రంథులనుంచి హార్మోన్ల ప్రసారానికి విటమిన్లు దోహదించేసే అవకాశం ఉన్నది.

తిరుపతిలోని వెటరినరీ కాలేజీలో వివిధ యాలజక్షుల బృందంవారు ప్రస్తుతం ఈ అవకాశం గురించి పరిశీలనలు జరుపుతున్నారు. ఇందుకుగాను ఈబృందంవారు "ఎ" "ఇ" విటమిన్లను తీసుకొని మాంస గ్రంథులలోని జీవకణ స్థాయిలలో వీటి కార్యకలాపాలను పరిశీలించ పూనుకొన్నారు.

అమెరికా ప్రభుత్వం ఈ పరిశోధనకు పి.ఎల్-480 నిధులనుంచి రెండు లక్షల రూపాయల విలువమిచ్చి తోడ్పడుతున్నది.

తిరుపతి వెటరినరీ కాలేజీ విజియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ కె. సత్యనారాయణరావు ఈపరిశోధన సత్ఫలితానికి అధ్వర్యం వహిస్తున్నారు. ఎండోక్రినాలజీ విద్యుపరిహార్మోన్ (ఎసిటిహెచ్) ఇన్సులిన్ హార్మోన్ల ప్రసారంపై ఈరెండు విటమిన్ల దూమిక ఏమిటో తెలుసుకోటానికి ప్రస్తుతం తమ బృందం పరిశోధన జరుపుతున్నదని డాక్టర్ సత్యనారాయణరావు చెప్పారు. "ఎ" విటమిన్ ఉండవలసిన దానికంటె ఏమాత్రం ఎక్కువగాఉన్నా, అంత ప్రమాణంలో "ఇ" విటమిన్ తగ్గిపోతుంది. పరిణామంగా జీవకణాలలో పోషకత్వం తగ్గిపోవటం, హార్మోన్ల ప్రసారాన్నికి దెబ్బతలగటంజరుగుతుంది" అని ఆయన చెప్పారు.

తిరుపతి పరిశోధక బృందంవారు ఎలుకలను, జుంబేళ్ళను తమ ప్రయోగాలకు వినియోగించుకొంటున్నారు. విటమిన్లు తక్కువగాఉన్న ఆహారాలను వీటికి మేపుతారు. పోషక లోపం తగ్గిన సూచనలు కనపడేవరకు అవని చేస్తారు. ఈ జంతువులు జీవించి. అవసానదశవచ్చే సమయంలో వాటిరక్తాన్ని సేకరించి. వాటిని చంపివేస్తారు. వాటి రక్తంలోని రసాయనిక పదార్థాలు, రేడియో ఇమ్యునో-ఎ సే ద్వారా హార్మోన్ ప్రమాణాన్ని అంచనావేస్తారు.

ఈ రంగంలో ఇంకాఎంతో కృషిచేయవలసి ఉన్నదని ఈయన అంటారు. తమ బృందం అవుల పైకూడాపరిశోధనలుచేయాలని కొంటున్నదని చెప్పారు. డాక్టర్ సత్యనారాయణరావు "అంతటితో హోమియో సైన్సువారిది" అని అంటారాయన

డి.కామ్(ఎఎంసి)మే'76 పరీక్షలు
ఎస్.ఎస్.సి/ఎస్.ఎస్.ఎల్.సి/హైదరాబాదు మెట్రిక్ చదివిన వారు అర్హులు
ఎన్‌రోల్‌మెంట్‌కు ఆఖరు తేది 8.11.75
ప్రాస్పెక్టస్ రు. 1/- పంపండి
నేషనల్
ఎడ్యుకేషన్ సెంటర్
చిక్కడపల్లి. హైదరాబాదు-500020.

Phone:- 62986
JAGRUTI
ROLLING SHUTTERS
1-7-152/2, BAKARAM, HYD-48

బ్రహ్మాండమైన 10% తగ్గింపు: దీపావళి వరకుమాత్రమే!
హెచ్. ఎం. వి. పిలిప్స్, మర్ఫీ, బుష్‌నెల్సా, సాంత్రు,

అహల్యా సంక్రందనము

(3వ పేజీ తరువాయి)

కానరాదని కమలాసనుడు బృందారకులలో చెప్పిన సందర్భంలో కవి వర్ణించిన యంగాంగ వర్ణన సహజాపాత రమణీయమై ఒప్పునది. ముద్దులాలను తన కిరువొంగున ముడి పెట్టుకొని ముద్దులాడి అంగములిట్టుంచి పలికెను :

"కన్నులై తేనరా! కన్న పన్నిధి గాని
మించు చిన్నులు గ్రుమ్మరింప వలదె
నన్నులై తేనరా! నరసుల హృదయాల
సంపూర్ణ వలపు పుట్టింప వలదె?

"కాంతమై నంతనరిమేం నిష్కాసు
మైన
మౌని వచ్చెనని మరుమరిబంధాలు గాని
జేయవలదే? యిటువంటి చిన్న దాని

* * *

ముజ్జగంబులలో గాని" అంటూ రేవ లోకపు వారకాంతల యందాలను గురించి వర్ణించి. ఎటువాన్నుచు ఒక క్రొత్త సృష్టిని గావింపుచునని వరుసగా పలుకుతారు. ఆ క్రొత్త రూపు పుట్టి అందాలను చందించింపో గాని మన కృష్ణప్ప రచనలలో మాత్రం అహల్య మొట్టల మట్టుమై నిలిచింది.

"కుదురై యొప్పులకుప్పయై తనువునం
గోరంత యొప్పంబులో
నిదియై నొప్పని జప్పనంబు గలదై
నిర్దంపు టాయ్యారియై
మదనోజ్జేపితయై గరాగరికయై మాటే
కృపుం బొమ్మయో మదిరాక్షి"

—కవి ఆ సుందరి వర్ణనలో నలితయలతి పదాలతో ద్రాక్షా పాకపు రుచులను చవి చూపినాడు పాఠకులకు. "ఆ పనికా జనతాతీతయిన" యైనప్పటికి నీతామహుడు-అహల్య అను నామకరణం చేస్తాడు. ఆ దంతిగమన తారుణ్య లావణ్యాలు సృష్టి కర్తకే విస్మయ ప్రభావములు కల్గించినవట! అమెను చూచి అప్సరలు తలవంచుకొనుటలో సందేహము లేదు. కవికిగల యౌర్వు,నేర్పు సంతయు ఈ మోహనాంగి యంగాంగ వర్ణన సందర్భమున ప్రదర్శించి 19 పద్యాలలో మధుర శృంగారాన్ని పోషించి, పాఠకుల నయ్యాల నూపినాడు. ఆమె అందానికి దేవతలు విస్మితులైరి. మహేంద్రుడు పడుచు గొనెను. పరస్పరావలోకనంలో నింద్రునికి అహల్యకు మధ్య అనురాగం చిగురు తొడుగుతోంది. తనకు అర్హిస్తా తెమోనని శచీపతి బ్రహ్మను యెంతగానో పొగడుట ఔచిత్య శోభితమైనది. "వన రుహ గర్భ! మీ మహిమ వర్ణన సేయ సమర్థుండె! యద్భుతం బనుపమ మక్షి భాగ్య వలమై తగు సృష్టి యొనర్చి తీవు" అన్న యింద్రుడు ఆ పెంటనే "వక్కడ నాల తువ్వయగు దక్కెర బొమ్మను సృష్టి చేయుటే యొక్కువ కాదు" అని బ్రహ్మకు సలహానిస్తూ "దీని పదికింపగు నాదుని నర్హుంచుటే గొప్పతనం" అని హెచ్చరిస్తారు. నేరుగా తనకిమ్మనుటలో సమంజసము కానరాదు. అది గుర్తించిన కవి కాబట్టి ఈ సందర్భమున యింద్రుని చేత లోక మర్యాదలను పాటింప జేస్తాడు. అయితే చిట్ట చివరకు "తక్కొడు లెవ్వరు గలరు. తన్వికి నేనొకరుండ దక్కగిన్" అని తన యుత్కంఠను వెల్లడి చేస్తాడు. కాని తమలానను దాతని కోరికను త్రోసి పుచ్చి, మునులలో నెక్కిరుడైన గౌతముని సర్వస్వలైన అహల్యను నియోగించుట, దేవేంద్రుడు నిరాశ చెందుట క్రమంగా జరిగినవి. చేయునది లేక విన్నుడై దేవరాజు అమరావతికి చేరుకొనును'

ఇక్కడి నుండి అహల్యా సంక్రందనుల వియోగ శృంగారం వర్ణింపబడినది కుని బాలికలలో సహల్య పేనవిహారం తమ్యంగా వర్ణితమైనది. గాత తపమునకు వెచ్చిన పితామహుడు అహల్యను గౌతమునికిచ్చి. పెళ్ళి చేస్తాడు. కాని ఇన్ను మలందు నింద్రు గుణశాంతనమల్ పేను సాదరంబుగా. విన్న కొద్ది జవరాలికి సంక్రందనునిపై విరాళి హెచ్చ బొడి గంది.

"వేళ యెరింగి కూడి రతిదేవరమలన్
దనియంచు యుల్లినన్
బాలిని బుజ్జగించి, రస భావములన్
గరగించు నాయకుం
డేల యదృష్ట హీనలగు నింతులకున్
లభియించు?"

—అని దాంపత్య జీవితంపట్ల సుఖ గ్నాదుగని అహల్యతన అదృష్టమునే నిందించుకొనుటలో జాలిగుండె వ్యక్త మౌతుంది. తాపమునకు ఓర్వ ని అమర పల్లభుడు సేతంయడవదడపగౌతమాశ్రమ మునకి రాకపోకలు సాగిస్తాడు. వారిరువురి యేకాంత సంభాషణా సందర్భమును పురస్కరించుకొని కవి మన్మథవన చమత్కారం అమోఘమైనదని పేరుగ చెప్ప నవసరంలేదు. చూడండి

"ఇం- ఎవరది యింటిలోపల?
అ- అదేవ్వడు?
ఇం- శక్రుడ
అ- చెల్లె! మీరలా? యిపలికిరందు.
ఇం- నీదు మగడెక్కడ?
అ- మూలవదార్థమేగె"

కవి భావగాంభీర్యంలోవృత్తులు మైత్రని సంభాషణకు దెంపులై నాటకీయతను తలపించుటలో కవి చూపిన ప్రతిభ అప్రతిమానమైనదని చెప్పుటలో అవంతియుఅతిశయోక్తి కానరాదు.

గౌత్రారి రాయబారిగా యోగిని వచ్చి అహల్యతో సురరాజు విరహమును విపరించుటతో మూడవ యాళ్ళాసము ఆరంభమైనది. యోగిని దేవేంద్రుని కోరికను జవ్వనితో చెప్పిన సందర్భము సహజ గాంభీర్యమును సంతరించుకొన్నది.

"యమవడుణాదు లెవ్వని కటాక్ష
మపేక్ష యొనర్చ రాయుం
గ్రమలు యదీయ రూపగుణకర్మము
లెన్నుము వంచి వైకరిన్
హేమకర సోదరీ రమణుడెవ్వడు వాకిటి
కాచ్చుకర్తియా
యమరవడుండె కోరే! నిను సంగన
నీతగు భాగ్యమెట్టిదో!!"

కేవాలు, యమవరుణాదులు ఎవ్వని గుణ గణాలను వేనోళ్ళ కొనియాడుచున్నారో అట్టి అమర వల్లభుడు అహల్యను కోరుట అదృష్ట ఫలమని అహల్య హృదయంలో అనురాగాన్ని పురికొల్పుతోంది. అయినా ఆ మాటలకు మొదట కోపమే కల్గింది అహల్యకు. కాని వెంటనే పుచ్చుపార్ల ప్రశంసంలో "చంద్ర కిరణమ్ము నోకిన చంద్ర కాంతమనగ పదియారు కళల జుమ్మరి కరంగ" వెన్నవలె ఆమె మనసు కరిగిపోతుంది. ఏమనున్న-నీ ప్రక్కనే యున్నదాన నని భావమునన్ దెనరూనబల్కవే"-అని తన ప్రేమ హృదయాన్ని విప్పిచెబుతోంది యోగినికి.ఆ సందేశంలోని పారవశ్యపు చిత్రణ పతితలను పరవశం చేస్తోంది.

అంతలో సందకార వర్ణన "పవన నిదాఘతాపముల దూన్పుటనామము సంము హెయునన్ గదిపె మహోపచారములు" అంటూ యుదుకొన్నవి. తారచోరులకిది సరవకాశం. సురరాజు తారుదె గౌతమ శ్రాణికి చేరుతాడు. బటిరంలో గౌతము డున్నంతకాలం అమరసిద్ధుడు అహల్యను సమీపించలేకు గదా! అందుకని నిరపాయమైన యొక యుపాయంబును ఆలోచిస్తాడు.

"కోడిగవుగంతు యూంన కోడివజ్రి
కోడియైకూసె కొక్కురుకోయటంబు"
ఇంద్రుని కోడికూతను కవి శ్లేష చమత్కారపు గారడిలో మనల్ని ఉత్తేజపరుస్తాడు. కోడి కూతతో మేల్కొన్న గౌతముడు గంగను చేరును. లోలోన మరిసి పోతూ మారువేషంలో ఇంద్రుడు అహల్య ప్రక్కన చేరును. చేరినవాడు-

"కావ్య! యొక పుంజు తన పెంటి
కోడి వలచి కూసెనా కది వేకుపట్కోడి
గాదు" అని తన కపట నాటకమును

బయల్పరచి. ప్రాద్దు పొడువంగ దద్దయు ప్రొద్దు గలదు. ముద్దుగా శయ్యకరు దెమ్మి ముద్దుగుమ్మ"-అని ప్రియురాలని రతికేళి రాయ తం చేస్తాడు. తగునాటు వలె బలవ్రగ మగనాలను నేను. అని శ్రీ సహజమైన తన వైముఖ్యాన్ని ప్రదర్శించ బోవును. కాని వచ్చిన వాడు మదనాసల సంతప్త హృదయుడు. ఊరకే విడిచి పుచ్చగలడా? మన కపికలం మాత్రం ఊరకుండునా : ఈసందర్భంలో వర్ణించిన శృంగారం సభ్యతా దూరమైన దని విమర్శకులు తలంతుడు. కావచ్చును అయితే సన్నివేశమునకు తనగి వర్ణన యుండుట యొక దోషమా? అయినప్పటికిని కవికొంచెం అతిగా వర్ణించుట అసభ్యమనిపించుకొంటుందేమో! ఇంద్రునికి ఆంక్షలు, ఆసలు పెడుతోంది. మగువ సరేనని తల యూపినాడు. ఇదుపురు పడక టింట అంగజ కేళిలో మేనులు మరచి పోతారు. ఆ పెనుగులాటలో. మిగుల జెదరిన యలకల పెయి పులకల తెలకు లరయుచు జిలుకల కొల్కిన, కేళి మందిరం నుండి బయటపడుతోంది. అయినప్పటికిని మదనుడు విడువడాయెను. పరస్పరాలింగనములు. నీవుకోలు-మొదలగు సన్నివేశాలలో కవి యావేశం ద్యోతకమౌతోంది. ఆశ్రమం నుండి వెడలిపోవుచున్న శుక్రుని గాంచిన గౌతముడు ఆగ్రహంతో ప్రచండమాత్రాండు డైనాడు..... ఓరీ:యాఖండల! కండ గెట్టుమున గడ్గాన లేక మదీయ కాంతనుద్దరంతన నాదుపేషమున చద్దలు బొందితి నట్లు గాన నీవలంగ పడీదువై తెరుగు" అని శపిస్తాడు.

అయ్యో! ఈ మోరశాపానికి కవిచిత్రం కపంలేదు; జాలిగుండె కాదేమో! ఔను. స్వకపోల కల్పనలో కవికి పట్టుదల చెందు కాదో! కాదో అన్న కవుల మాటిరిగానే శచీపతికి మేషాండము లతికించి. కాపాడి యుండక పోయెడి వాడా?

మరుక్షణమే భార్యను వీలుస్తాడు. అహల్యమోని దెంగట నీళ్ళ చెంబుతో నిలుచుంటుంది. కన్నులవెంట నిప్పులు రాలుతున్నవి గౌతమునికి." యెంతటి జ్ఞంతవే: బలరాతిని గోరి కూడితివి రాతిరి జామున గావునన్ బలా!రాతి శరీరమందు మని రాజమువిన్" శపిస్తాడు. ఇక్కడ మునియాగ్రహమును ప్రదర్శించుటకై యెత్తుకొన్న వృత్తులువీర రసస్ఫోరకములై విలసిల్లినవి.

భార్య గౌతముని పాదాల బడి శాప పర్యవసానం మాత్రం ప్రసాదించుమంటూ ప్రార్థించుతోంది. కాకుని వెంట వచ్చిన రాముని పాదరేణువుల స్పర్శతో నీ శాపం తీరుతుంది, అని శాపావసానం తెలియ జేస్తాడు గౌతముడు. కాలం గడచి పోయింది. రాముడు విడిలికై గౌతమాశ్రమం గుండా పోవు చుండును. అహల్యకు శాప విమోచనం జరుగుతుంది. గౌతముడు శ్రీరాముని కొనియాడును. అతనీని వీడ్కొలిపి గౌతముడుఅహల్యతో తిరిగి దాంపత్య జీవితమును ప్రారంభిస్తాడు. దీనితో కథ సుఖాంత మౌతోంది.

ఈ విధముగా కదను రసోత్తరముగా మలచి, కావ్యమును శృంగార ప్రధానంగా సంతరించిన సుముఖం వేంకటకృష్ణప్ప నాయకుని అపూర్వ కళా చమత్కృతి సరస జన స్తుతనీయమగుచున్నది.

గిరిజనులకు భూవసతి

గిరిజనులు అత్యధికంగా నివసించే ప్రాంతాలలో భూముల పరాధీనానికి సంబంధించిన సమస్యలను శీఘ్రంగాపరిష్కరించడం నేటి అవసరమనిపిం. దేశంలో అనేకప్రాంతాలలో అమలులోఉన్న కౌలు చట్టాలలో గిరిజనుల భూములు గిరిజనేతరుల స్వాధీనం కావడాన్ని అమలు చేసేందుకు కొన్ని ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. అయితే, ఆచరణలో మాత్రం ఈ నిబంధనలు అనుకొన్నంత కట్టుదిట్టంగా ఉపయోగపడడంలేదు.

గిరిజనులభూముల పరాధీనానికి సంబంధించిన లావాదేవీలు చాలావరకు చట్టపరిధికి వెలుపల జరుగుతున్నాయి. ఎందుకంటే ఇలాంటి లావాదేవీలు అమ్మకాల రూపంలో జరగడంలేదు. వడ్డీవ్యాపారులకు అప్పుపడ్డ గిరిజనులు ఆ అప్పు తీర్చలేక వడ్డీ వ్యాపారుల యుక్తులకు బలవుతున్నారు. వడ్డీ వ్యాపారులు గిరిజనుల భూములను తనఖా పెట్టుకొంటున్నారు. అయితే ఈ లావాదేవీలను కాగితంపైన చూపడంలేదు. గిరిజనుల భూములను వడ్డీ వ్యాపారులే సాగుచేసుకోవడమో లేక, గిరిజనులచేతనే సాగు చేయించుకొని పరిణాలను అనుభవించడమో జరుగుతున్నది. ఈ విధంగా గిరిజనుల భూములను గిరిజనేతరులు స్వాధీనం చేసుకోవడం జరుగుతున్నది.

గిరిజనులపరిస్థితి మెరుగుపరచడానికి ఇటీవల అతిముఖ్యమైన చర్యలు కొన్ని తీసుకోవడం జరిగింది. వీరు చెల్లించవలసిన అప్పులపై మారిటోరియం పెడించారు. గిరిజనుల భూములను ఇతరులు పొందకుండా చట్టపరంగా మరింత కఠినమైన చర్యలు తీసుకొంటున్నారు. సమాజంలోఅట్టడుగునఉన్న గిరిజనుల ప్రయోజనాల పరిరక్షణకు ఈచర్యలు ఉపయోగపడగలవని ఆశిస్తున్నారు.

అయితే, వీరిభూముల పరాధీనంపై చట్టపరమైన ఆంక్షలు విధించి, వీరికి తిరిగి వారిభూములు లభించేలా చూచినంతమాత్రాన ఈ సమస్య పరిష్కారం అవుతుందని అనుకోకూడదు. ఇంతదాకా వడ్డీ వ్యాపారులపై ఆధారపడివున్న ఈ గిరిజనులకు ఇకముందు ఆర్థికపరిష్కారం లేకుండా పోవడం పిచ్చిపని.

క్రొత్త చట్టాలు

గిరిజనులభూముల పరాధీనాన్ని నిరోధించే పాతచట్టాలలోని లొసుగులను తొలగించి, వాటిని మరింత సంప్రదాయంగా అమలుపరచవలసిన అవసరాన్ని పూర్తిగా గుర్తించడం జరిగింది. గిరిజనులసంఖ్య ఎక్కువగాఉన్న రాష్ట్రాలలో ఆయారాష్ట్ర ప్రభుత్వాలు క్రొత్తగా చట్టసంబంధమైన కొన్నిచర్యలు తీసుకొన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సంబంధమై తీసుకొన్నచర్యలను ముందుగావరిశీలిద్దాం. 1951లో అమలులోకివచ్చిన ఒక నిబంధన షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనేతరులకు గిరిజనులభూముల అమ్మకాలను నిషేధించింది. గిరిజనేతరులు చట్టవ్యతిరేకంగా గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొన్న సందర్భాలలో ఆ భూములనుండి గిరిజనేతరులను ఖాళీ చేయించడానికిమాత్రం ఈ నిబంధన వీలు కల్పించింది.

గిరిజనులకు న్యాయమైన పరిహారాలు లేకుండా తమ స్థిరాస్తులను అమ్మడానికి ఎవరైనా నిరాకరిస్తే, ప్రభుత్వం ఆ ఆస్తులను స్వాధీనపరచుకొని బహిరంగ వేలంద్వారా నష్టపరిహారం చెల్లించడానికి ఈ నిబంధన వీలు కల్పించింది.

గిరిజన ప్రాంతాలలోని వ్యక్తి ఎవరైనా అతను షెడ్యూలు తెగలకు చెందినవాడైనా కాకపోయినాసరే తనభూమిని స్వాధీనం చెయ్యకుండానే భూమి అనుభవాన్ని లీజుకో, ఏ వ్యవసాయ సంఘానికోగాని, వాణిజ్యవ్యాపారంకుగాని, రాష్ట్రప్రభుత్వమో లేదా పొందిన ఇతర ఏ సంస్థకు గాని, తనకు పెట్టడానికి వీలుగా ఈ నిబంధనను సవరించారు. ఇందువల్ల గిరిజనులు తమ తక్షణావసరాలకోసం వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసిన అవసరంగానీ, వారికితమ భూములను స్వాధీనం చెయ్యవలసిన అవసరంగానీ ఉండదు. ఈవిధంగా అప్పు తీసుకొన్న గిరిజనుడెవరైనా అప్పులు తీర్చలేకపోతే, ఆభూమిని గిరిజనులు. లేక షెడ్యూల్డు తెగలవారు అధికసంఖ్యలో ఉన్న సహకార సంఘాలుగానీ మాత్రమే అమ్మడం జరుగుతుంది.

తెలంగాణాప్రాంతంలోనూ ఈ విషయమై గట్టిచర్యలు తీసుకొన్నారు. కేరళ రాష్ట్రం లోనైతే ఇటీవలఒక చిట్టము లమోదించింది. ఈ చిట్టం ప్రకారం 1960 జనవరి 1వ తేదీనుంచి ఈ క్రింద అమలులోనివచ్చే తేదీవరకు షెడ్యూలు తెగలవారు ఈ తెగలకుచెందనివారికి అమ్మిన స్థిరాస్తులకు సంబంధించిన లావాదేవీలన్నీ చెల్లవు. భవిష్యత్తులో మంచు అనుమతి లేకుండా జరిగే స్థిరాస్తుల బదిలీలుకూడా చెల్లవు.

బరిస్సాలో షెడ్యూలు ప్రాంతాలలోకి షెడ్యూలు తెగలవారు భూములపై అనుభవించిన హక్కులను పరిశీలన చేయడాన్ని చట్టం సరిచేస్తున్నది. ఈ చట్టంలోచేసిన ఒక సవరణద్వారా షెడ్యూలు తెగలవారు తమ భూములను గిరిజనేతరులకు అమ్మడం నిషేధించబడింది. ఇదే చట్టానికి క్రొత్తగా మరో సవరణకూడా జరిగిపోతున్నది. గిరిజన భూములను అనుమతిలేకుండా స్వాధీనపరచుకొన్న గిరిజనేతరులకు వడ్డీతో అప్పులను పెంచడానికేగాక, ఇలా అనుమతిలేకుండా గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొనడాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణించడానికి, వారికి రెండేళ్లదాకా కఠిన శిక్షలేక లేదా, 2 వేలదాకాజుర్మానా లేక, ఈ రెండూ విధించడానికి ఈ సవరణ చట్టం వీలు కలుగుతుంది.

గిరిజనుల ఆర్థికాభివృద్ధి

చట్టసంబంధమైన ఈ చర్యలన్నీ గిరిజనులకు భూమిపైగల హక్కులను పరిరక్షించడానికి ఉద్దేశించినవి. అయితేఇవి తమ భూములను గిరిజనేతరులకు స్వాధీనం చెయ్యవలసిన అవసరం వారికితలెత్తి కలగకుండా చూడాలంటే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరచాలి. ఇదేలక్ష్యంతో, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఒక కార్యక్రమం అమలు చేస్తున్నారు.

కేంద్రప్రభుత్వ పథకం

వీటన్నిటికి తోడుగా కేంద్రప్రభుత్వం కేంద్రరంగంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం చేపట్టి చేపట్టింది. కొన్ని గిరిజన ప్రాంతాలను ఎన్నుకోనేసి ఈ కార్యక్రమం క్రింద వారి సమగ్రాభివృద్ధికి కృషి జరుపడం జరుగుతున్నది. ఈ కృషిలో భాగంగా వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన పథకాలు, ఉద్యోగ పథకాలు మొదలగునవి. మామిడి మొదలగు పండ్ల పెంపకం, మామిడి మొదలగు పండ్ల పరిరక్షణ, భూములను గిరిజనులకు పంపిణీ, మొదలగునవి కొన్నిచోట్ల అమలు పరచడం జరుగుతున్నది. ఇదే కార్యక్రమం క్రింద గిరిజన సహకార సంఘాలను పటిష్టం చెయ్యడం, గ్రామ ప్రాంతాలలోవ్యవసాయ ఉత్పత్తులు, అటవీ, ఉత్పత్తుల పరిరక్షణ క్రమంగా ప్రోత్సహించడం, రాళ్ళపర్యాటనం, అమ్మకం సంస్థల ఏర్పాటు మొదలైన లక్ష్యములకూడా తీసుకొంటున్నారు.

ఇలాంటి ప్రతిప్రాజెక్టులన్నీ 10 వేల గ్రామాలకు పనుంచారు. లేక 20 వేల మంది గిరిజనులకు (రెండు హెక్టార్ల కన్నా నీటిపారుదల సౌకర్యం ఉన్న, లేక హెక్టార్ మెట్టభూమి ఉన్నా

(మరో 6వ పేజీలో)

పంచాయతీ రాజ్

(3వ పేజీ తరువాయి)

మొట్టమొదటి సారిగా అమలు పరచిన పనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్షిణాదిని మనం సగర్వంగా చెప్పుకోవచ్చు. 1958లో జిల్లా కాక ద్వాకు చొప్పున తాత్కాలికంగా మొత్తం 20 పంచాయతీ సమితులు ఏర్పాటు చేయబడ్డాయి. ఇవి ఒక సంవత్సరం కాలం వరకు పని చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. వీటి అనుభవం ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం 1959 నవంబరు1వ తేదీన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు. జిల్లా పరిషత్ చట్టాన్ని తయారు చేసింది. పంచాయతీరాజ్ సంస్థల పరిణామంలో ఇది చెప్పుకోదగ్గ మట్టం.

త్రివిధ స్థాయిల పద్ధతి

జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తు, బ్లాకు స్థాయిలో పంచాయతిసమితి,గ్రామస్థాయిలో పంచాయతీ. యీ మూడు విధములుగా ఏర్పాటు చేయబడిన పంచాయతీ సంస్థల పర్యవేక్షణ క్రింద తొలిసారిగా ప్రణాళికా పథకాలు అమలు కావడం ఆరంభమైంది. ప్రజలు ప్రజాప్రతినిధులు ఈ అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

1975-76 బడ్జెటులో సామాజికాభివృద్ధి కొరకు రూ. 14.09 కోట్లు కేటాయింపబడినాయి. ఈకార్యక్రమంలో పంచాయతీరాజ్ సిబ్బంది, శిక్షణ కేంద్రాలు, ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం, గ్రామీణ నీటి సరఫరా పనులు మున్నగునవి చేరివున్నాయి. ఇంతేకాక పంచాయతీరాజ్ సంస్థలకు సహాయంచేయడానికి పంచాయతీరాజ్ శాఖతోపాటు వివిధ శాఖలు కలిసి మొత్తం రూ. 89.02 కోట్లు కేటాయించాయి. ఈ కార్యక్రమాల్లో ప్రజారోగ్యం నీటిసరఫరా చిన్నతరహా నీటిపారుదల, రోడ్లు పంతెనలు, సామాజిక అభివృద్ధి మున్నగునవి చేరి వున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 21 జిల్లా పరిషత్తులు 324 పంచాయతి సమితులు 1591 గ్రామ పంచాయతీలు వున్నాయి.

ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం

పంచాయతీరాజ్ సంస్థలు అమలుజరుపుతున్న ప్రయుక్త పౌష్టిక ఆహార కార్యక్రమం గ్రామసీమల్లో ప్రజలఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించబడింది. బడిపిల్లలకు, గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ఈ కార్యక్రమంద్వారా మేలు చేకూరుతున్నది. కోళ్ళపెంపకం, చేపల పెంపకం పూళ్ళల్లో కూరగాయల పెంపకం, వాటిని పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో చాలా ముఖ్యమైన అంశాలు. ఈ పథకం అమలుకు యునిసెఫ్, కేర్ సంస్థలు తోడ్పడుతున్నాయి. ఈ కార్యక్రమం 70 పంచాయతీలలోని600గ్రామాల్లోఅమలు జరుగుతున్నది. నీటిసరఫరా,చిన్నతరహా నీటిపారుదల పనరుల మరమ్మతులు, రవాణా అభివృద్ధి కార్యక్రమాలు కూడా అమలు పరచబడుతున్నాయి.

పంచాయతీరాజ్ సంస్థల పని విధానాలను సమీక్ష చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1964లో పాటిల్ కమిటీని, 1967లో రాజు కమిటీని, 1968లో వెంగళరావు కమిటీని నియమించింది. ఈ కమిటీలు చేసినసిఫారసులను అమలుపరచడంవల్ల ఈసంస్థలు పటిష్టంగా పని చేయడానికి వీలు కలుగుతున్నది.

ప్రజల కొరకు ఏర్పాటు చేయబడినట్టివి పంచాయతీరాజ్ సంస్థలు కనుక ఈ సంస్థలు బాగా అభివృద్ధి చెందడానికి వీలు వుంది. ఈ విషయాన్ని ఇప్పుడు జరుగుతున్న రాజకీయపరిణామాలు మనకు స్ఫురింపచేస్తాయి.

సాలెగూడు

(3వ పేజీ తరువాయి)

సింది. ఆ సర్టిఫికేట్లలో అందలమెక్కినవారినే హేళనచేసే యీ నడమంత్రపు సిరిగాళ్ళకు సిగ్గులజ్జలా: కొందలికసిగిన ఉంది. బండ బూతులు తిట్టాలని యింకా ఏమేమోచేయాలని.వీళ్ళంపిరిసీ.చివరకు తన లోడబుట్టిన అక్కనికూడా.

రెండుమూడుసార్లు ధైర్యంచేసి రావులమ్మను అడిగాను. "బావరోచెప్పి ఏదైనా అయిపోట్లాను సర్టిఫికేటు తెప్పించి నాకూ ఓ కానిస్టేబుల్ ఉద్యోగంయిప్పించమని!" పాపం రావులమ్మ కూడా కాస్త ధైర్యం తెచ్చుకొని అడిగింపిహూరా: రంగారావు ఖయ్యనలేచాడు "నా బావమరిది అనిచెప్పుకుంటూ నా దగ్గర కానిస్టేబుల్‌గా వేయించినా: ఇంకానయం. చప్రాసిగా వేయించమనలేదు. తక్కువబుద్ధులు లేక ఆలోచనలు కుక్కుసుతెచ్చి సింహాసనంపీఠ కూడాపెట్టినట్టయింది. నీకేం తక్కువయిందని నీతమ్ముడికేంతక్కువయింది.ముప్పూ బలాతని అరిగించుకోలేక ఇలగల్లా కొట్టుకుంటున్నాడు." అంటూ తిట్లదండకం చదివాడు రంగారావు ఆ తరువాత కూడా చాలా సార్లు కొండలు తెగించి "నాకోదారి చూపండి-బాబోచెప్పు" అన్నా, రావులమ్మ మాత్రం మళ్ళీ అడగలేదు. మొండి ధైర్యంతో నాకే అతికాడు. రంగారావు తిట్లతోకాకుండా బాబుఎత్తాడు. రావులమ్మ మొట్టుసవీరుస్తూ యిద్దరి మధ్యకొచ్చి నిలబడింది.

కొండలికి ఎక్కడలేని విసుగు విరక్తి కలిగింది.

"పోనీ హరిజనులకు ఏవో అప్పులు యిస్తున్నారట. ఒక దుకాణం తెరుస్తాను. అప్పు యిప్పించమన్నాడు. "కొండలు" మీ మనం హరిజనులకూ.యీఊళ్లో మళ్ళీ గట్టిగా ఆ మాటలంటే వంపేనా అన్నాడు రంగారావు. "వంపేస్తా" అని మాట అన్నాడు కాని కొండలి కంఠమందు తనఅక్క కోపాన్ని కనిపించకపోతే నిజంగానే చేసేవాడు. చేయలేక "సాలె", అంటూ పళ్ళటిగించాడు.

కొండలు రాత్రికి భోజనంచేయలేదు. అసలు కొండలు అస్వస్థతనేదన విషయం అయింట్లో ఎవరికీ తెలిసినట్టు కూడాలేదు. కొండలు యిక అయింట్లో ఉండలేనని ఉంటే ఊపిరాడక ఉక్కిరి బిక్కిరై చచ్చిపోతానని తుక్కు నిర్ధారించుకున్నాడు.

దరిద్రాను మధ్యతరగతి సంసారైతే వాడే దరిద్రానికి నిజమైన శత్రువు అని తెలిసింది కొండలికి.

"ఈ కుతర్కపు విషయంకుండి. యీ సాలెగూడునుండి బయటపడాలి. పారిపోవాలి. ఎక్కడైతేకుటలం. అంతస్తు సమాజపు సంప్రదాయం మధ్యపెట్టి మిద్యాభ్రమలు లేకుండా ఉంటయో అక్కడికి మనిషి మనిషిగా మమత మానవతలతో స్నేహపూర్వకంగా స్వతంత్రంగా బ్రతుకగలవో అక్కడికి అలాంటి నవసమాజంలోకి-నవ చైతన్యంలోకి-అ సమాజం వాసవలో కనిపించకుండేచోటికి.ఎన్నిఅవరోధాలువచ్చినా, ఎదిరించితెగించిఎదురుపోరాడి సాధిస్తాను. నూతనయుగం సృష్టిస్తాడు!"

ధృఢనిశ్చయంతో తూర్పుదిక్కు వరుగెత్తాడు కొండలి.

దేనా బ్యాంక్

వారి డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు దీపావళి శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేస్తూ, ఈ శుభసమయంలో ఒక కొత్త పొదుపు పథకాన్ని ప్రవేశపెడుతున్నారు

నెలనెలా, మీ డబ్బు త్వరత్వరగా
దొంతర దొంతర్లుగా పెరిగేందుకు మార్గం
దేనా బ్యాంక్
సమృద్ధి డిపాజిట్ పథకం



ఇప్పుడే రూ. 1,000 పెట్టుబడి పెట్టండి. ఆ పైన 61 నెలల తర్వాత రూ. 1,659 గానీ, 120 నెలల తర్వాత రూ. 2,707 గానీ, 240 నెలల తర్వాత రూ. 7,328 గానీ, అందుకోండి.

మీరు ఆదా చేసిన డబ్బుపై అధికంగా ఆర్జించేందుకు, ఇదిగో ఒక సులభ మార్గం. దేనా బ్యాంక్ వారు కొత్తగా ప్రవేశపెడుతున్న సమృద్ధి డిపాజిట్ పథకం, సంవత్సరానికి 8.3% నుండి 31.64% వరకు మీకు వడ్డీని ఆర్జించి పెడుతుంది. ఎందుకంటే, ఇందులో ప్రతినెలా వడ్డీ, కట్టి కలుపబడుతుంది. ఫలితంగా మీకు వడ్డీతో పాటు వడ్డీపై వడ్డీ కూడా లభిస్తుంది.

ఇతర వివరాల కోసం మీకు దగ్గరగా ఉన్న దేనా బ్యాంక్ బ్రాంచిని సంప్రదించండి.

దేనా బ్యాంక్
(భారత ప్రభుత్వ యాజమాన్యం)
హెడ్ ఆఫీస్: పాన్సుపట్ రోడ్, న్యూఢిల్లీ 400 023.

RATAN BATRA DR/TEL/284

మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది





